ప్రజాశక్తి

సోమవారం 22 డిసెంబర్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

కొమ్మాలపాటికి రిక్తహస్తం

పల్నాడు టిడిపి అధ్యక్షుడిగా షేక్ సైదా

సీనియర్ నేతల విస్మయం

గుంటూరుకు మాణిక్యాలరావు నియామకం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

టిడిపి జిల్లా అధ్యక్షులు పేర్లను ఆదివారం అధికారికంగా ప్రకటించారు. ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అనుమతితో పార్టీ నేతలు విడుదల చేసిన అధ్యక్షుల్లో పలు మార్పులు జరిగాయి. గుంటూరు జిల్లా టిడిపి అధ్యక్షులుగా పిల్లి మాణిక్యాలరావు పేరును ఖరారు చేశారు. పల్నాడు జిల్లా అధ్యక్షులుగా ఉన్న కొమ్మాలపాటి శ్రీధర్‌ను మరోసారి జిల్లా అధ్యక్షులుగా నియమిస్తారని గత మంగళవారం టిడిపి నాయకత్వం ప్రాథమికంగా ఎంపిక చేసిన జాబితాలో పేర్కొన్నారు. అయితే అనూహ్యంగా ఆదివారం ప్రకటించిన జాబితాల్లో కొమ్మాలపాటి శ్రీధర్‌కు మొండి చేయి చూపారు. కొమ్మాలపాటి స్థానంలో పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులుగా అమరావతికి చెందిన షేక్ సైదాను ఎంపిక చేశారు. సైదా నియామకంపై పల్నాడు జిల్లాలోని సీనియర్ ఎమ్మెల్యేలు సైతం ఆశ్చర్య పోయారు. తమకు పరిచయం లేని, జిల్లాలో ఎంతో మంది సీనియర్లు ఉండగా ఆకస్మికంగా సైదాను ఎంపిక చేయడంపై పలువురు టిడిపి నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారని తెలిసింది. పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కు, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌కు మధ్య ఉన్న ఆధిపత్య పోరాటంలో ఈ మార్పు జరిగినట్టు తెలిసింది. కొమ్మాలపాటి అభ్యర్థిత్వాన్ని భాష్యం ప్రవీణ్ వ్యతిరేకించారు. కొమ్మాలపాటి స్థానంలో షేక్ సైదా పేరును ప్రవీణ్ మంత్రి నారా లోకేష్‌కు సిఫార్సు చేసినట్టు టిడిపి వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో కొమ్మాలపాటి మార్పు జరిగిందంటున్నారు. తనను నియమించకపోయినా బాధపడబోనని అయితే ఐదు రోజుల క్రితం విడుదల చేసిన జాబితాలో తమ నాయకుడి పేరు ప్రకటించి అధికారిక జాబితాలో పేరు లేకపోయే సరికి కొమ్మాలపాటి వర్గీయులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. తాజా పరిణామాలపై శ్రీధర్ తీవ్ర మనస్తాపానికి గురిఅయినట్టు తెలుస్తోంది. గత ఎన్నికల్లో పెదకూరపాడు నుంచి పోటీ చేసే అవకాశం రాకపోవడంతో ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇస్తానని చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో బహిరంగంగానే ప్రకటించారు. గత ఏడాదిన్నర కాలంలో పలు మార్లు ఎమ్మెల్సీల ఖాళీలను భర్తీ చేసినా కొమ్మాలపాటికి అవకాశం దక్కలేదు. ఎమ్మెల్సీ పదవిని ఇవ్వకపోవడంతో పాటు కనీసం జిల్లా అధ్యక్ష పదవి నుంచి తప్పించడంపై ఆయన తీవ్రంగా కలత చెందినట్టు తెలిసింది. 2019 నుంచి 2024 వరకు పార్టీ కోసం పనిచేసిన వారిని విస్మరించారనే భావన సీనియర్లు వ్యక్తం చేస్తున్నారు. గుంటూరు జిల్లా అధ్యక్షులుగా లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యారావు, ప్రధాన కార్యదర్శిగా పోతినేని శ్రీనివాసరావును నియమించారు. పల్నాడు జిల్లా అధ్యక్షులుగా షేక్ సైదాను, ప్రధాన కార్యదర్శిగా నల్లపాటి రామచంద్ర ప్రసాద్‌ను నియమించారు. అయితే రామచంద్ర ప్రసాద్ తాను జిల్లా అధ్యక్ష పదవి కోరితే ప్రధాన కార్యదర్శి గా నియమించడంపై అసంతృప్తి వ్యక్తం చేసినట్టు చెబుతున్నారు. అయితే తమ పార్టీ సామాజిక న్యాయం పాటించిందని టిడిపి నాయకులు చెబుతున్నారు. గుంటూరు, బాపట్ల జిల్లాలకు దళితులకు అవకాశం ఇచ్చి పల్నాడు జిల్లాలో మైనార్టీలకు అవకాశం ఇచ్చారని అందువల్ల కొంత మంది సీనియర్లకు అవకాశం దక్కలేదని మాజీ మంత్రి ఒకరు వ్యాఖ్యానించారు. సీనియర్ నేతల మధ్య ఐక్యత లేకపోవడం, కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి ఇవ్వకూడదని నిర్ణయం తీసుకోవడం వల్ల గుంటూరులో మధ్యేమార్గంగా మాణిక్యాలరావును ఎంపిక చేసినట్టు తెలిసింది.

గుంటూరులో పోలియో చుక్కలు వేస్తున్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

పోలియో రహిత సమాజంలో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి-గుంటూరు

నరసరావుపేటలో చిన్నారికి పల్స్‌పోలియో డ్రాప్స్ వేస్తున్న ఎంపి శ్రీకృష్ణదేవరాయలు

పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఐదేళ్లలోపు ప్రతి బాల బాలికకూ పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. స్థానిక శ్రీనివాసతోట అర్బన్ పిహెచ్‌సిలో ఆదివారం జిల్లా కలెక్టర్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండు చుక్కలు నిండు జీవితాన్ని కాపాడుతుందని, అంగ వైకల్యం నుండి దూరంగా ఉంచుతుందని చెప్పారు. చిన్నారులకు అంగవైకల్యం సంభవిస్తే జీవితాంతం ఆ వ్యక్తి, కుటుంబం బాధపడాలన్నారు. మానసికంగా క్షోభను అనుభవించాల్సి ఉంటుందని చెప్పారు. ఇటువంటి పరిస్థితులను అధిగమించుటకు రెండు చుక్కలు ఆర్యవస్యం అన్నారు. చిన్నారులకు సమయానుసారం ఇమ్యూనైజేషన్ చేయించాలని కోరారు. కాగా జిల్లా మొత్తం మొదటి రోజు 214981 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయటం లక్ష్యం కాగా, 208735 మందికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి తెలిపారు.

యథేచ్ఛగా విక్రయాలు

పిడుగురాళ్ళలో గంజాయి గుట్టు రట్టు

స్కూటీలో కేజీ గంజాయి తరలిస్తున్న ఇద్దరు మహిళలు

విచారణలో మరో మూడున్నర కేజీల ఉన్నట్లు గుర్తించిన పోలీసులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

పట్టణంలో గంజాయి వినియోగం, సరఫరా జోరుగా సాగుతుంది. యువత, విద్యార్థులు, కార్మికులే లక్ష్యంగా గంజాయి వినియోగం జరుగుతుంది. తక్కువ ధరకు, సలభంగా లభ్యమవుతున్న గంజాయి కారణంగా యువత మత్తుకు బానిసవుతూ, వారి భవిష్యత్‌ను చీకట్లోకి నెట్టేసుకుంటున్నారు. కాలేజీల పరిసరాలు, బస్టాండ్లు, కూలి పనులు చేసే ప్రాంతాలు గంజాయి సరఫరాకు అడ్డాలుగా మారుతున్నాయి. పట్టణంలో శనివారం పోలీసులు ద్విచక్ర వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా పట్టణానికి చెందిన ఇద్దరు మహిళలు స్కూటీపై కేజీ గంజాయిని తరలిస్తుండగా పోలీసులు వారిని గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించగా వారి వద్ద మరో మూడున్నర కేజీల గంజాయి ఉన్నట్లు తెలపడంతో పోలీసులు నివ్వెరపోయారు. వెంటనే వారి ఇంటిని తనిఖీ చేసి వారి వద్ద ఉన్న మూడున్నర కేజీల గంజాయిని కూడ స్వాధీనం చేసుకున్నారని ఇంటి పరిసర ప్రాంతల వారు తెలియజేశారు. మెత్తంగా నాలుగున్నర కేజీల గంజాయి పట్టుబడినట్లు సమాచారం. గతంలో పలుమార్లు గంజాయి తాగుతున్న వారిని పోలీసులు

2 లో

గుంటూరులో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం : కేంద్ర మంత్రి పెమ్మసాని

2 లో

మిర్చిపై తెగుళ్ల నివారణకు చర్యలు

సస్యరక్షణ పద్ధతులు పాటించాలి - చలి వల్ల చీడపీడలు పెరుగుతున్నాయి

రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

ఉద్యాన శాఖ జిల్లా అధికారి రవీంద్రబాబు

మిర్చి పైరుపై వివిధ రకాల తెగుళ్లు ఆశిస్తున్నాయని వాటి నివారణకు రైతులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఉద్యానశాఖ జిల్లా అధికారి బి.రవీంద్ర బాబు తెలిపారు. ప్రస్తుతం జెమినీ వైరస్, నల్లతామర, తెల్లదోమ ప్రభావం అధికంగా ఉందని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం మంచు ఎక్కువగా కురుస్తున్నందున తెగుళ్ల వ్యాప్తి ఎక్కువగా ఉందన్నారు. దీని నివారణకు తక్షణం రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజాశక్తి ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలు వెల్లడించారు.

తెగుళ్ల తక్షణ నివారణకు తీసుకోవాల్సిన చర్యలు?

తెల్లదోమ నివారణకు పెగాసస్ ఎకరానికి 250 ఎంఎల్, సెఫినా 250 ఎంఎల్, లానో 200 మిల్లీ ఎంఎల్, ఎస్‌ఎల్‌ఆర్ 525 రకం 300 ఎంఎల్ రకం పిచికారి చేయాలన్నారు. నల్లతామర నివారణకు పొలం గట్లపైన, లోపల కలుపు మొక్కలు తొలగించాలి. తెగులు సోకిన మొక్కలను ఎప్పటికప్పుడు పీకేసి వాటిని నాశనంచేయాలి. గ్రీజు, ఆముదం పూసిన పసుపు రంగు అట్టలను ఏర్పాటు చేయాలి. అలాగే ఎక్స్‌పోనస్ 34 ఎంఎల్ ఎకరాకు వాడాలి. గ్రేసియా 160 ఎంఎల్, సిమోడిస్ 240 ఎంఎల్, రోగార్ 500 ఎంఎల్, మోవెంటో 200 ఎం ఎల్ రకాల్లో ఏదో ఒకటి ఎకరాకు పిచికారి చేయాలన్నారు. ఈ మందులను మార్చి మార్చి పిచికారి చేయాలన్నారు. సింథటిక్ పైరీ థ్రాయిడ్స్, బయోమందులను వినియోగించకూడదు.

తామర పురుగుల ఉధృతి నివారణ?

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో తామర పురుగులు విజృంభిస్తున్నాయి. తక్కువ సమయంలో ఎక్కువగా వస్తున్నాయి. ఒక్క మిరప పంటపైనే కాకుండా కూరగాయలు, పూలమొక్కలు, అపరాలు, పత్తిపై కూడా తామర పురుగు వ్యాప్తికి అవకాశాలు ఉన్నాయి. వీటి నివారణకు సాధ్యమైనంత వరకు పశువుల ఎరువును భూమిలో దున్నేయాలి. ఎకరానికి 200 కేజీల వేప చెక్కను చివరి దుక్కిలో వేసుకోవాలి. వేపనూనె ను సిఫార్సు చేసిన ఇతర మందులతో కలిపి పిచికారి చేసుకోవాలి. తామర పురుగు ఉధృతిని తట్టుకుని నిలబడే హైబ్రిడ్ వెరయిటీలు సాగు చేసుకోవాలి.

మిర్చికి సస్యరక్షణ చర్యలు?

మిరప పంటలో తెగుళ్ళు మరియు చీడపీడలను అరికట్టడానికి రైతులు సస్యరక్షణ చర్యలను చేపట్టాలి. పోషక లోప సవరణకు మెగ్నీషియం సల్ఫేట్ ను పై పిచికారి చేయాలి. మిరపలో వైరస్ తెగులు తెల్ల దోమ ద్వారా వ్యాప్తి చెందుతుంది కనుక తెల్ల దోమని నివారించగలిగినట్లయితే ఈ వైరస్ తెగులు ఉధతిని అరికట్టవచ్చు. కేవలం పురుగు మందులపైనే ఆధారపడకుండా వేపనూనె, కానుగ నూనెను పిచికారి చేస్తుండాలి. మొక్కలు ఏపుగా పెరిగి కాయలమీద కూడా పురుగు ఉధృతంగా ఉంటే పొలంలో బాటలు వేసి మొక్క మొత్తం తడిసేటట్టు సిఫార్సు చేసిన మందులు వాడాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు పంట నీటి ఎద్దడికి గురికాకుండా చూడాలి. సూక్ష్మపోషక లోపాలు తలెత్తకుండా పోషకాలు అందచేయాలి. అధిక మోతాదులో నత్రజని ఎరువులు వాడకూడదు. పురుగు మందులు వినియోగించే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఏ ఒక్క పురుగును మందుల ద్వారా పూర్తిగా నివారించడం సాధ్యం కాదు. కవలం సస్య రక్షణ చర్యల ద్వారా మాత్రమే పురుగు ఉధృతిని తగ్గించవచ్చు.

(ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి)

యథేచ్ఛగా విక్రయాలు

(మొదటి పేజీ తరువాయి)

అదుపులోకి తీసుకున్నపటికీ రాజకీయ అండదండలు ఉండటంతో వారిని పోలీసులు వదిలేయాల్సిన పరిస్థితి వచ్చింది. వారిని విచారణ చేసి ఉంటే అసలు దొంగలు పట్టుబడేవారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటీవల పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావు పట్టణ పోలీస్ స్టేషన్‌లో రికార్డులు తనిఖీ చేశారు. ఆ సందర్భంలో గంజాయి వినియోగం తగ్గిందని గంజాయి సరఫరాపై కఠిన చర్యలు తీసుకున్నామని ప్రస్తుతం గంజాయి వినియోగం తగ్గిందని తెలిపిన నాలుగు రోజులకే పట్టణంలో ఇంత పెద్ద మెత్తంలో గంజాయి దొరకడం ఆశ్చర్యం.

చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎంపీ,ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ ఆవరణలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. రవి ఆధ్వర్యంలో పల్స్ పోలియో కేంద్రాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయులు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదరవాడ అరవిందబాబు, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పాల్గొని 5 ఏళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఎంపీ, ఎమ్మెల్యేలు పోలియో చుక్కలు ప్రాధాన్యతను వివరించారు. నిండు జీవితానికి 2 చుక్కలు దోహదం చేస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ కార్యక్రమానికి చేసిన ఏర్పాట్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమానికి హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షత వహించారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ తన పసితనంలో తన తల్లిదండ్రులు ఈ పోలియో చుక్కల మందు వేయకపోవడం వల్ల తన రెండు కాళ్లకు పోలియో వ్యాధి సోకిందని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తప్పకుండా తమ 5 ఏళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. తద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పోలియో రహిత రాష్ట్రంగా, పోలియో రహిత దేశంగా మార్చుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కపలవాయి విజయ్ కుమార్, జనసేన నాయకులు సయ్యద్ జిలాని, హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు

టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులుగా షేక్.జాన్ సైదా, నల్లపాటి రామచంద్ర ప్రసాద్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా షేక్.జాన్ సైదా, నల్లపాటి రామచంద్ర ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు టిడిపి రాష్ట్ర కార్యాలయం నుండి ఆదివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. పల్నాడు జిల్లా ఎమ్మెల్యేలు, పార్టీ నేతలలో ఆశ్చర్యానికి గురి చేసింది. టిడిపి నేతలకు పూర్తిగా తెలియని పెదకూరపాడు నియోజకవర్గానికి చెందిన జానీ భాషాను జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించడంపై టిడిపి శ్రేణులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో ముఖ్య నాయకుల ఆమోదం ఉన్న వివాదరహిత రాజకీయ నేపథ్యం ఉన్న మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌కు జిల్లా అధ్యక్ష పదవి దక్కకపోవడంపై టిడిపి వర్గాలలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నల్లపాటి రామచంద్ర ప్రసాద్ 2024 ఎన్నికలకు ముందు నరసరావుపేట నియోజకవర్గ సీటు కోసం ప్రయత్నించి అధిష్టానం ఆదేశాల మేరకు డాక్టర్ చదలవాడ అరవిందబాబు గెలుపుకు విశేష కృషి చేశారు. కూటమి అధికారంలోకి రాగానే రాష్ట్ర కార్యదర్శి హోదా కల్పించడంతో పాటు అరుదైన గౌరవం కల్పిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చినట్లు సమాచారం. రాష్ట్ర కార్యదర్శి హోదా నుండి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడంతో నల్లపాటి రామచంద్ర ప్రసాద్ కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు ఆయన అనుచరులు వాపోతున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఎమ్మెల్యే సీటు త్యాగం చేసి పెదకూరపాడు నియోజకవర్గంలో భాష్యం ప్రవీణ్ విజయం కోసం అహర్నిశలు పనిచేసిన శ్రీధర్‌ను 2వ సారి జిల్లా అధ్యక్షునిగా నియమించనున్నట్లు 4 రోజుల నుండి పుకార్లు షికారు చేశాయి. తాజాగా ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా 25 పార్లమెంట్ స్థానాలలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను ప్రకటించడంతో టిడిపి క్యాడర్‌లో కొంత అసంతృప్తి నెలకొంది. అధిష్టానం కొత్త జిల్లా కమిటీపై పునఃపరిశీలన చేయాలంటూ పల్నాడు జిల్లా నాయకులు, కార్యకర్తలు విజ్ఞప్తి చేస్తున్నారు.

నల్లపాటి రామచంద్ర ప్రసాద్, షేక్. జాన్ సైదా

గుంటూరులో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం త్వరలోనే వస్తుందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరులోని వివిధ ప్రాంతాలకు తాగునీటిని సరఫరా చేసేందుకు అమృత్ పథకం ద్వారా చేపట్టనున్న రిజర్వాయర్ల నిర్మాణంకు ఆదివారం ఆయన అంకమ్మనగర్ వద్ద శంకుస్థాపన చేశారు. గుంటూరు నగరం చుట్టుపక్కల విలీన ప్రాంతాలకు శాశ్వత, సురక్షిత తాగునీటి సరఫరా కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తునట్టు తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారార్థం ఏటి అగ్రహారం, ఉద్యోగ నగర్ లో ఏర్పాటుచేసిన ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయర్లు, ఎన్‌జివో కాలనీలో అర్బన్ హెల్త్ సెంటర్ల నిర్మాణం ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు గుంటూరు నగరానికి సమగ్ర నీటి సరఫరా కల్పించడమే తమ లక్ష్యం అన్నారు. నగర పరిసర ప్రాంతాల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఎలివేటెడ్ స్టోరేజ్ ట్యాంకులు శిథిలావస్థకు చేరుకున్నాయని, ప్రజల ఆరోగ్యం దష్ట్యా మొత్తం 7 ట్యాంకులను కొత్తగా పునర్నిర్మించేందుకు రూ.35 కోట్లతో ప్రణాళిక రూపొందించామన్నారు. ఏటి అగ్రహారం, ఉద్యోగ నగర్ ప్రాంతాల్లో ట్యాంకులకు శంకుస్థాపనలు చేపట్టామన్నారు. నీటి సరఫరాను మరింత మెరుగుపర్చేందుకు ఉండవల్లి ప్రాంతంలో 600 హెచ్.పీ సామర్థ్యంతో పంపింగ్ వ్యవస్థను రూ.3.28 కోట్లతో అభివద్ధి చేస్తున్నామన్నారు. అదేవిధంగా 15వ ఆర్థిక సంఘం నిధుల కింద రూ.కోటితో ఒక అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు.

అమత్ పథకం కింద రూ.370 కోట్లతో కృష్ణా నది నుంచి గుంటూరుకు నేరుగా నీటిని తీసుకువచ్చే ప్రాజెక్ట్‌ను ఆమోదించారన్నారు. అధికారుల సమన్వయంతో గుంటూరులో సుమారు రూ.500 కోట్లతో రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ సిస్టమ్స్ పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి గారు, గుంటూరు మేయర్ కోవెలముడి నాని, కమిషనర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు.

వివా వివిఐటియులో ఘనంగా ప్రారంభమైన యువజనోత్సవాలు

ప్రజాశక్తి - పెదకాకాని

వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ విశ్వవిద్యాలయంలో జాతీయ స్థాయి యువజనోత్సవం వివా-వివిఐటియూ 2025-26 వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వివిఐటియూ ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాంబాబు కొడాలి. ప్రో-ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించి, క్రీడా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ యువ జనోత్సవానికి నేపథ్యంగా ఎంచుకున్న 'యానిమి ఇన్ ద స్ట్రీట్ ఆఫ్ చైనా' ప్రతిభంబించేలా యూనివర్శిటీ ప్రాంగణం మొత్తం చైనా లోని సంస్కృతులు, ఆకృతులలతో తీర్చిదిద్దారు. చైనా దేశస్తుల సంస్కృతులు, సాంప్రదాయాల వస్త్రధారణతో కూడిన ప్రతిరూపాలను యువజనోత్సవ ప్రాంగణంలో ఏర్పాటు చేసారు. సాంస్కృతిక, సాంకేతిక, క్రీడా మూడు విభాగాల నుండి 94 అంశాలలో పోటీలు నిర్వహించగా వివిధ కళాశాలకు చెందిన 9500 మంది విద్యార్థులు ఈపోటీలలో పాల్గొన్నారు. తొలిరోజు విద్యార్థులు పెద్దమొత్తంలో క్రీడా పోటీలలో పాల్గొన్నారు. తొలిరోజు ముగింపు కార్యక్రమంలో సిద్దార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ డీమ్డ్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పరుచూరి వెంకటేశ్వరరావు మాట్లడుతూ విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి యువజనోత్సవాలు ఉపయోగపడుతాయని జీవన నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాల పెరుగుదలకు క్రీడలు కళలు దోహదపడుతాయని తెలిపారు. పెద్ద సంఖ్యలో యువత ఈపోటీలలో ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరమని అన్నారు. వివిఐటియూ ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ మూడు రోజులపాటు జరగనున్న ఈ వేడుకలలో విద్యార్థులు అహ్లాదకరంగా పాల్గొనాలని, వివా వివిఐటియూ ద్వారా విద్యార్థులు మంచి అనుభూతులను దక్కించు కోవాలని పేర్కొన్నారు. విద్యార్థులలోని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి వారిలోని సృజనా త్మకత, నైపుణ్యాలను వెలికితీసేందుకు ఈ వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. తొలి రోజు పోటీలలో విజేతలకు బహుమతులు, మరియు ప్రశంసాపత్రాలను అందచేసారు.

నోటీసు
మహారాజశ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు
ఐ.ఎ. 101/2024 ఇన్ ఓ.యస్. 138 / 2022

బిట్వీన్:
టు:
మన్నవ వెంకటేశ్వరరావు (డైడ్)
మన్నవ కోటేశ్వరి మరియు 2 వగైరాలు
...పిటీషనర్లు / వాదులు
మరియు
మన్నవ శేషగిరమ్మ మరియు 5 వగైరాలు
...రెస్పాండెంట్లు / ప్రతివాదులు

1వ రెస్పాండెంట్: మన్నవ శేషగిరమ్మ భర్త (లేటు) చంద్రశేఖరరావు అలియాస్ చంద్రశేఖర్
2వ రెస్పాండెంట్: మన్నవ నాగేశ్వరరావు తండ్రి (లేటు) చంద్రశేఖరరావు అలియాస్ చంద్రశేఖర్
1, 2 వారల నివాసం ఎండ్రాయి గ్రామం, అమరావతి మండలం, పల్నాడు జిల్లా
3వ రెస్పాండెంట్: బి.కస్తూరి భర్త వెంకటరావు, నివాసం హౌసింగ్ బోర్డు, విజయవాడ, కృష్ణా జిల్లా

పై నెంబరుగల ఐ.ఎ.లలో పిటీషనర్లు/వాదులు రెస్పాండెంట్లు/ప్రతివాదులు అయిన మీపై భాగపంపిణీ నిమిత్తం దావా వేసినందున, సదరు దావాలో 1వ పిటీషనర్ మరణించినందున వారి తరపున 2 నుండి 4 వారసులు అయినందున వారిని పిటీషనర్లు/వాదులుగా చేర్చుతూ ఐ.నెం.101/2024 పిటీషన్ దాఖలు చేసిన పిమ్మట, అందులో 1,2,6 రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారాను, పోస్టల్ ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపిననూ మీకు ముట్టనందున, కాలయాపన చేయుచున్నందున, కోర్టువారు పేపరులో ప్రకటన చేయుట ద్వారా తెలియజేయమనగా ఇందుమూలముగా తెలియజేయుచున్నాను. పై కోర్టులో మీ హాజరు నిమిత్తం ది.31-12-2025వ తేదీ ఉ.10.30ని॥లకు స్వయముగా కాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని పైకోర్టువారి ఎదుట హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.

(కోర్టు వారు ఉత్తర్వుల మేరకు)

వాయిదా: 31-12-2025
గుంటూరు,
తేది:20-12-2025

మన్నెం వెంకటేశ్వరరావు,
పిటీషనర్లు/వాదుల తరపు అడ్వకేటు,
సత్తెనపల్లి, సెల్: 9912570045.

సీజ్ చేసిన ట్రాక్టర్లు

రెండు ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి - కొల్లిపర

బాపట్ల జిల్లా కొల్లూరు మండలం చిలుమూరు గ్రామం నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను చక్రాయ పాలెం వద్ద పట్టుకొని సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు కొల్లిపర ఎస్సై ఎన్.సి. ప్రసాద్ తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రూ. లక్ష కాజేసిన సైబర్ నేరగాళ్లు

ప్రజాశక్తి -సత్తెనపల్లి రూరల్

సైబర్ కేటుగాళ్లు ఓ వృద్ధుడి నుంచి రూ. లక్ష కాజేసారు. సత్తెనపల్లి మండలం గుడిపూడి గ్రామానికి చెందిన బండారుపల్లి పిచ్చయ్య కుమారుడు విదేశాల్లో ఉంటున్నాడు. డ్రగ్స్ కేసులో మీకొడుకుని అరెస్టు చేశామని పిచ్చికు సైబర్ నెరగాళ్ళు శనివారం మధ్యాహ్నం ఫోన్ చేశారు. డబ్బులు ఇస్తే మీ కుమారుడు పేరు తొలగిస్తామని చెప్పి మూడు విడతలుగా రూ.లక్ష కాజేశారు. మోసాన్ని గుర్తించిన పిచ్చియ్య ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సైబర్ క్రైమ్ పోలీసులకు ఫోన్ చేయాలని పోలీసులు సూచించారు.

వ్యభిచార ముఠా అరెస్టు

ప్రజాశక్తి - పెదకాకాని

జిల్లా పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తమ సిబ్బందితో గట్టి నిఘా నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు పెదకాకాని పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆటోనగర్ సమీపంలోని ప్రముఖ ఆసుపత్రి వెనుక జివిఆర్ ప్రైమ్ అనే హోటల్ పేరు ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు స్పెషల్ బ్రాంచ్ పోలీసులు దాడి చేసి ఏడుగురు మహిళలను, తొమ్మిది మంది విటులను, మేనేజర్, ఆర్గనైజర్‌ను అదుపులోనికి తీసుకున్నారు. వీరిని పెదకాకాని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. జిల్లాలో గంజాయి, పేకాట, వ్యభిచారం, కోడి పందాలు, సింగిల్ నెంబర్ లాటరీలు వంటి చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వకుల్ జిందల్ హెచ్చరించారు.

నూతన వస్త్రాలు, నిత్యావసరాలు పంపిణీ చేసిన దిలీప్

పేదవారికి అండగా పెన్నీ మినిస్ట్రీస్

ప్రజాశక్తి -తెనాలిరూరల్

పెన్నీ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రూరల్ మండలపరిధిలోని పెదరావూరు గ్రామంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో సంస్థ వ్యవస్థాపకులు, సినీదర్శకులు దిలీప్ రాజా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పేదలకు సహాయం చేయడమే నిజమైన క్రైస్తవత్వమని పేర్కొన్నారు. క్రీస్తు బోధనలు ఆచరణీయమని అన్నారు. సంస్థ డైరెక్టర్ ప్రదీప్ దోనేపూడి మాట్లాడుతూ పెన్నీ మినిస్ట్రీస్ సచ్ఛంద సేవా సంస్థ ద్వారా 25ఏళ్లుగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

కారంపూడిలో జగన్ జన్మదిన వేడుకల్లో వైసిపి నాయకులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వైసిపి పల్నాడు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి, వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్. జగన్మోహన్ రెడ్డి 54 పుట్టిన రోజు వేడుకలు వైసిపి జిల్లా కార్యాలయంలో ఘనం గా నిర్వహించారు. డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లా డుతూ సేవా కార్యక్రమాలలో భాగంగా మెగా రక్తదాన శిబిరం లో 100 మంది యువకులు రక్తదానం చేశారని జిల్లా ప్రభు త్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ, అనాధా శ్రమం లో నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించా మన్నా రు. 2029 ఎన్నికలలో వైసిపి అధికారంలోకి రావడం, నరసరావు పేటలో తాను గెలవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి పల్నాడు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డికి చెందిన సుస్మిత ఆర్థో అండ్ ట్రామా కేర్ హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. తమ అధినేత వైఎస్. జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా తమ హాస్పిటల్‌లో నిర్వహించిన ఆర్థో, నరాల వ్యాధులకు సంబంధించి ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిం దన్నారు. వైద్య శిబిరంలో చికిత్స కొరకు వచ్చిన రోగులకు ఉచితంగా అన్ని రకాల వైద్య పరీక్షలు, ఎక్స్-రేలు, ఎముకల సాంద్రతకు సంబంధించిన పరీక్షలు, శస్త్రచికిత్సలు ఉచితంగా చేసి, రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు.

ప్రజాశక్తి - కారంపూడి

కారంపూడి పట్టణ వైసిపి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, వైసిపి రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి జన్మ దిన వేడుకలు స్థానిక డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్ర హం వద్ద నిర్వహించారు. పల్నాడు జిల్లా వైసిపి యస్‌సి సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్, కారంపూడి మం డల జడ్‌పిటిసి షేక్ షఫి మాట్లాడారు. కార్యక్రమంలో కారంపూడి పట్టణ అధ్యక్షులు బొమ్మిన అల్లయ్య, మాజీ వాక్ేబోర్డు చైర్మన్ షేక్అక్బర్, రాష్ట్ర యస్‌టి సెల్ కార్య దర్శి జాన్‌పాల్ నాయక్, యంపిటిసిలు షేక్ ఆరిఫ్, వేముల లింగయ్య, అంతరగడ్డ ఏసోబు, కోమేరా అంకారావు, నందిగం ఇస్సాక్, గాలం హనుమంతరావు, షేక్ మొహమ్మద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

వైసిపి రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి మద్దూరి విజయ బాలచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సొలస గ్రామంలో జరిగిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు, సెమీ క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి విడుదల రజిని పాల్గొన్నారు. యువనాయకుడు మద్దూరి రామచంద్రారెడ్డి, రాష్ట్ర ఐటీ విభాగం, యువజన విభాగ ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరాన్ని రజిని ప్రారంభించారు. రజిని వెంట జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి, మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ వెంకటేశ్వర రావు, యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, ప్రభుదాస్, ఎడ్లపాడు మండల అధ్యక్షుడు వి.రాజు, జాకీర్, చింతారావు, శివ రామకృష్ణ, పెద బాబు, దేవినేని శంకరరావు, పుట్టకోట సాంబయ్య, కర్నాటి సుబ్బారావు, సొలస గ్రామ వైసిపి యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు, పాల్గొని విజయవంతం చేశారు.

కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ సాంబశివరావు

రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

ప్రజాశక్తి - తెనాలి

పట్టణ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు ఆదివారం సీఐ ఎస్ సాంబశివరావు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రౌడీషీటర్ల పై ఉన్న కేసులు, ఏయే కేసులలో నిందితులు, వారి ప్రవర్తన వంటి వివరాలను వారి ద్వారానే తెలు సుకున్నారు. ఆయన మాట్లాడుతూ రౌడీ షీటర్లు కదలికల పై పోలీసుల నిఘా ఉంటుందని చెప్పారు. కొంతమంది ఇళ్ల వద్ద విచారించిన క్రమంలో ప్రవర్తన సరిలేదని కుటుంబ సభ్యులే ఫిర్యాదు చేస్తున్నారని చెప్పారు. విధిగా ప్రవర్తన మార్చుకోవాలని, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలలో పాల్గొనకూడదని హెచ్చరించారు. పోలీసులు పిలిచినప్పుడు కచ్చితంగా స్టేషన్కు హాజరుకావాలని చెప్పారు. కార్యక్రమంలో ఎస్సై ఎన్ ప్రకాశరావు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ దుర్మరణం

ప్రజాశక్తి - దుర్గి

ఆర్టీసీ బస్సు కింద పడి మహిళ మృతి చెందిన సంఘటన ఆదివారం మండల పరిధిలోని ముటుకూరులో జరిగింది. ఎస్సై సుధీర్ కుమార్ వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన మిరియాల లక్ష్మి (32) బస్సు ఎక్కేందుకు బస్టాండ్‌కు వచ్చింది ఆ సమయంలో చిగురుపాడు నుంచి నరసరావుపేట వెళ్లే ఆర్టీసీ బస్సు ముటుకూరు రావడంతో అదే మాచర్ల బస్సుల అనుకొని ముందుకు పరుగెత్తడంతో లక్ష్మిని ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. సంఘటనలో అక్కడికక్కడే మృతి చెందింది. లక్ష్మీ భర్త అంకారావు ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సైసుధీర్‌కుమార్ చెప్పారు.

ఫ్లెక్సీలు చించివేత

ప్రజాశక్తి-తాడేపల్లి

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఉండవల్లిలో ఏర్పాటు చేసిన రెండు ఫ్లెక్సీలను శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు చించి వేశారు. మెయిన్ బజార్‌లోని కోస్టల్ బ్యాంక్, హరిజనవాడలోని జగజ్జనరా విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల ను చించి వేయడంతో వైసిపి కార్యకర్తలు తీవ్ర ఆగ్రహావేషాలు వ్యక్తం చేస్తున్నారు. ఉండవల్లి గ్రామంలో కుల, మత, రాజకీయ వివాదాలు ఎన్నడూ లేవని, అన్నదమ్ములు వలే కలిసి ఉండే గ్రామంలో ఇటువంటి దుశ్చర్యల వలన ఐక్యత దెబ్బ తింటుందని పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా రాజకీయ పరమైన వివాదాలకు ఉండవల్లి ఎప్పుడూ దూరంగా వుంటుందని గ్రామస్తులు తెలిపారు. లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం, అటు ముఖ్య మంత్రి చంద్రబాబు ఉన్న గ్రామంలో ఇటువంటి సంఘటన జరగడం శోచనీయమని వాపోతున్నారు. సెన్సిటివ్ గా మారిన ఈ అంశంలో ఫ్లెక్సీలు చించిన ఆగంతకులు ఎవరో పోలీసులు కనిపెట్టి మరోసారి ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఉండవల్లి గ్రామస్తులు కోరుతున్నారు

ఆగంతకులు చింపిన ఫ్లెక్సీ

రాజేష్‌ను సన్మానించిన స్కూల్ అధ్యాపకులు, సిబ్బంది

సైన్స్ ఎగ్జిబిషనుకు విశేష స్పందన

ప్రజాశక్తి- తాడేపల్లి

ఉండవల్లి సెంటలోని వేదాక్షరి ప్రీస్కూల్లో ఆదివారం ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌కు విశేష స్పందన లభించింది. ముఖ్య అతిథిగా జనసేన పార్టీ యువనేత జొన్న రాజేష్ పాల్గొ న్నారు. స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ దాసరి భవ్యశ్రీ స్వాగతం పలికారు. పిల్లలు నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను పరిశీ లించి విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీస్తున్న స్కూల్‌అధ్యాపకులని రాజేష్ ప్రశాంశించారు. రాజేష్‌ను స్కూల్ అధ్యాపకులు, స్టాఫ్ సన్మానించారు. స్కూల్ అధ్యాపకులు పద్మజ, రమ్య, మీనాక్షి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు

ప్రజాశక్తి - తుళ్లూరు

విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలను అల వరచుకోవాలని స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ అన్నారు. మం డల కేంద్రం తుళ్లూరులో మేరీమాత సిబిఎస్ ఈ హైస్కూల్ 35వ వార్షికోత్సవ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా జరి గాయి. వేడుకలకు ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే హాజ ర య్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లా డు తూ చదువు బట్టీపట్టించే విద్యావిధానమే సరైనదని విద్యా ర్థుల తల్లిదండ్రులు భావించే రోజులు వచ్చాయనీ, చదువంటే కేవలం మార్కులు తెచ్చుకోవడం కాదన్నారు. నేటి సాంకేతిక పరిజ్ఞానం తో చదువుతో పాటు విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభను కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలల్లో క్విజ్, ఆటలు, పాటలు, డ్యాన్స్, డ్రాయింగ్ వంటి పోటీలను నిర్వహించడాన్ని తప్పుబట్టాల్సిన అవసరం లేదని, ఈ తరహా కార్యక్రమాలు విద్యా ర్థులలో దాగి వున్న ప్రతిభను వెలికి తీస్తాయన్నారు. మేరీమాత హైస్కూల్ కరెస్పాండెంట్ రెవ.ఆల్ఫాన్స, రెవ.మోలీ, ఉపాధ్యా యులు, సిబ్బంది పాల్గొన్నారు.

131 క్వార్టర్ బాటిల్స్ అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - పెదనందిపాడు

పెదనందిపాడు మండలంలోని గుంటూరు పర్చూరు రహదారిలో గౌరవ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం నాకాబంది కార్యక్రమం పెదనందిపాడు సబ్ ఇన్స్పెక్టర్ చల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా పెదనందిపాడు నుండి పాలపర్రు కు అక్రమంగా 131 క్వార్టర్ బాటిల్స్ కారులో తరలిస్తుండగా పట్టుకున్నారు. వాహన డ్రైవర్ ను అదుపులో తీసుకొని కేసు నమోదు చేశారు.వాహనాల్లో మారణాయుధాలు, మాదకద్రవ్యాలు, అక్రమ మద్యం వంటివి రవాణా చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై సత్యనారాయణ హెచ్చరించారు.

ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది

పల్నాడు జిల్లా, అమరావతి మండలం, అమరావతి గ్రామం,కన్నెధార చలమయ్య (లేటు) కుమారుడు: కన్నెధార శ్రీనివాసరావు తెలియజేయునది. పల్నాడు జిల్లా, అమరావతి మండలం,అమరావతి పంచాయితీ పరిధిలో గల H. NO : 6-77/3 చెందిన కన్నెధార చలమయ్య (లేటు)కుమారుడు: కన్నెధార శ్రీనివాసరావు పేరుతో ఉన్న ఒరిజినల్ పాసుపోర్టు కలిగి ఉన్న బ్యాగు, అమరావతి నుండి గుంటూరు బైక్ పై వెళ్తున్నప్పుడు ఒరిజినల్ పాసుపోర్ట్ కలిగిన బ్యాగు మార్గమధ్యంలో పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది సెల్ నెంబర్ కు తెలియజేయగలరు.

ఫోన్ :9000194194.

నోటీసు u/or 21 Rule 34 of CPC

మహారాజ శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో చీరాల.

EP. No. 62/2025

IN

O.S NO 46/2017

Between :

పల్లపోతు వెంకట సుబ్రహ్మణ్యం గారి తరపున వారి పవర్ ఆఫ్ ఏజెంట్ అయిన కొత్తమాసు సురేష్ ... డిక్రిహోల్డర్

And

1.నేలపాటి ఎస్తేరమ్మ వగైర ...జడ్జిమెంట్ డెటార్స్

To,

2వ JDR,

యారవ శోభారాణి, W/o శ్రీను,

R/o 24th లైను, శారదా కాలనీ,

గుంటూరు - 522002.

పై నెంబరు E.P ని డిక్రి హోల్డర్ E.P షెడ్యూలు దాఖలా స్థిరాస్థికి,స్థిరాస్థి విక్రయ దస్తావేజు నెం.820/2007 తేది.14-02-2007కు రిజిస్టర్ ఒప్పుదల దస్తవేజున DHR అయిన తన పేరుని వ్రాయించి ఇవ్వమని 2వJ.D.R అయిన నీపై దాఖలు చేసియున్నారు. ఇందు నిమిత్తమై నీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ది.21-01-2026 ఉదయం 10:30 నిమిషాలకు నీవు స్వయంగా కాని లేదా వకీలు గారి ద్వారా కాని పై కోర్టు వారి ఎదుట హజరై మనవిచేసుకొనవలెను. లేనిచో నీ పరోక్షమందు విచారించి తీర్మనించబడునని ఇందుములముగా తెలియచేయడమైనది.

(కోర్టు వారి ఆదేశాల ప్రకారం ప్రకటన జారీ చేయువారు.)

ఇట్లు,

బండారుపల్లి హేమంత కుమార్,

అడ్వకేట్ & నోటరీ (భారత ప్రభుత్వం)

B.Com, BL

చర్చి కాంపౌండ్, చీరాల.

Cell: 9440242350

గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించండి

సిపిఎం ఆధ్వర్యంలో ప్రతుల దహనం - నేడు సత్తెనపల్లి అంబేద్కర్ బొమ్మ వద్ద నిరాహార దీక్ష

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ప్రతులను దహనం చేసిన కార్మికులు, కౌలురైతులు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్లో బిల్లు చేసిన ఉపాధి హామీ స్కీం 2025ను రద్దుచేసి గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005 కొనసాగించాలని. సిపిఎం నాయకులు, ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఎం ఆధ్వర్యంలో గుడిపూడి ఎస్టీ కాలనీ వద్ద సత్తెనపల్లి- అమరావతి రహదారిపై ఉపాధి హామీ స్కీం 2025 ప్రతులను కాల్ మీకి చెందిన వ్యవసాయ కార్మికులు కౌలు రైతులు పాల్గొని దహనం చేశారు. సిపిఎం మండల కార్యదర్శి పెండ్యాల మహేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పాములయ్య మాట్లాడుతూ పేదలకు పని హక్కుగా ఉన్న ఉపాధి హామీ చట్టం 2005ను కేంద్రంలోని మోడీ ప్రభు త్వం మార్చేసి ఉపాధి హామీ స్కీం 2025ను తీసుకు రావడాన్ని పేదలు, వ్యవసాయ కార్మికులు, రైతులు వ్యతిరే కిస్తున్నారని అన్నారు. ఉపాధి హామీ చట్టం 2005 వచ్చిన 20 సంవత్సరాల కాలంలో గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవ సాయ కార్మికులు, పేదలు రైతుల కుటుంబాలకు ఆర్థికంగా ఉపయోగ పడిందని అన్నారు. వ్యవసాయం సంక్షోభం వలన పని దినాలు తగ్గిపోయిన కాలంలో గ్రామీణ ప్రాంతా ల ప్రజలకు భరోసాగా నిలిచిందని అన్నారు. పని హక్కుగా భరోసాగా ఉన్న ఈ చట్టాన్ని స్కీముగా మార్చి రద్దు చేసే కుట్రలు బిజెపి ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఇప్పటివరకు కేంద్రం 90 శాతం రాష్ట్రం 10శాతంగా ఉన్న మొత్తం ఖర్చుల వాటాను కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం వాటాకి పెంచారనీ, పని చూపకపోతే ఇచ్చే నిరు ద్యోగ భృతి వేతనాల చెల్లింపులు ఆలస్యం అయితే ఇచ్చే నష్టపరిహారం పని ప్రదేశాలలో ప్రమాదం జరిగితే చెల్లించిన నష్టపరిహా రాలు, సౌకర్యాల కల్పనకయ్యే ఖర్చులు ఇచ్చే బాధ్యత రాష్ట్రాలపై పెట్టారని అన్నారు. ఇప్పటివరకు ఆయా రాష్ట్రాల లో వేతనదారులు ఎంతమంది పనిచేస్తే అంతమందికి ఇస్తుందని కానీ ఇప్పుడు గ్రాంట్ రూపంలో కేటాయి స్తుందని అన్నారు. దీని వలన కేంద్ర ప్రభుత్వం కేటాయించిన గ్రాంటుకు మించి పని చేసినట్లయితే మొత్తం ఖర్చును ఆయా రాష్ట్రాలు భరించాల్సి వస్తుందని దీనివల్ల లోటు బడ్జెట్లో ఉన్న మన రాష్ట్రం పరిస్థితి మూలిగే నక్కపై తాటికాయ పండు చందంగా ఉంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే ఉపాధి హామీ స్కీమ్ స్కాములు చేసుకోవడానికి పనికి వస్తుంది తప్ప పనిచేసే కూలీలకు ఉపయోగం లేదని అన్నారు. ఇటువంటి ఉపాధి హామీ స్కీంను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005ను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ మేరకు ఈనెల 22న సోమవారం సత్తెనపల్లి తాలూకా సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఒకరోజు నిరాహార దీక్షలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి జి రజిని పిన్నమనేని భాను ప్రకాష్, ఆదాం షఫీ, సామ్యేలు, షేక్ కాలేషా వలి, బద్దుల హనుమంతరావు, గుడిపూడి ఎస్టీ కాలనీకి చెందిన వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

ధూళిపాళ్ల సొసైటీ కార్యాలయం

పక్క జిల్లాకు ధూళిపాళ్ల సొసైటీ రికార్డులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల ఆంధ్రా బ్యాంక్ రైతు సేవా సహకార సంఘం రికార్డులు పక్క జిల్లాకు తరలిపోయాయి. ధూళిపాళ్ల సొసైటీలో జరిగిన అక్రమాలపైన, 2018 నుండి 2025 వరకు జరిగిన అన్ని రకాల లావాదేవీలపై కోఆపరేటివ్ అధికారులు సహకార చట్టంసెక్షన్ 51 ప్రకారం విచారణ చేపట్టారు. సొసైటీ ఎమ్‌డిలు , సొసైటీ ఉద్యోగులు, పాలకవర్గ సభ్యులు, డిపార్ట్మెంట్ ఆడిటర్ల పాత్రపై ఆరు నెలలుగా విచారణ జరుపుతున్నారు. విచారణ అధికారిగా సత్తెన పల్లి అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె.అంజమ్మను నియమిస్తూ పల్నాడు జిల్లా సహకార అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. విచారణ అధికారి సొసైటీలో రికార్డులు తనిఖీ చేయాల్సి ఉం టుంది. కానీ దీనికి భిన్నంగా సొసైటీలో ఉన్న అన్ని రకాల రికార్డులు గుంటూరులో ఉన్న విశ్రాంత ఉద్యోగి ఇంటికి అం జమ్మ తరలించినట్లు సమాచారం. దీంతో పాటు విచారణ అధి కారి అంజమ్మకు సహాయకురాలిగా ధూళిపాళ్ల సొసైటీ బ్యాం కుకు గతంలో పర్సన్ ఇన్చార్జిగా పని చేసిన టి.రజనీని నియ మించుకుంది ఆమెపై అనేక అవినీతి ఆరోపణలున్నాయి. విశ్రాంత ఉద్యోగి సొసైటీ ఉద్యోగులు ఆడిటర్లను డబ్బులు కోసం డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సొసైటీలో ఉండాల్సిన రికార్డులు గుంటూరుకు తరలిపోవటం పై ఉన్నతాధికారులు విచారణ జరిపించి బాధ్యు లపై చర్యలు తీసుకోవాలని సొసైటీ సభ్యులు కోరుతున్నారు.

ప్రతిభా పరీక్షకు అనూహ్య స్పందన

ప్రజాశక్తి - వినుకొండ

గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి సందర్భంగా మ్యాథ్స్ అండ్ సైన్స్ ఒలంపియాడ్ - 2025 ప్రతిభా పరీక్షను ఎం.కె.ఆర్ అండ్ కే.ఎల్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఆదివారం 3 నుంచి నుండి 8వ తరగతి విద్యార్థులకు నిర్వహించినట్లు గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి తెలిపారు. పల్నాడు, ప్రకాశం జిల్లాల నుండి 1200 పైగా విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. ప్రతి క్లాస్‌కు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు (2000,1500,1000) నగదు ప్రోత్సాహక బహుమతి, మెమొంటోస్, నాలుగు ఐదవ స్థానాల్లో నిలిచిన వారికి కన్సోలేషన్ బహుమతులు అందించామని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మికులకు నూతన వస్త్రాలు అందజేస్తున్న సురేష్‌రెడ్డి

సమిష్టి కృషితోనే ఆర్టీసీ అభివృద్ధి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

అందరి సమిష్టి కృషితోనే ఆర్టీసీ అభివృద్ధి చెందుతుందని ఆర్టీసీ నెల్లూరు చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆర్టీసీ డిపోలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ స్వచ్ఛాం ధ్ర కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ అంటే వ్యాపార సంస్థ కాదనీ సేవా సంస్థ అని అన్నారు. డిప్యూటీవో అజిత్ కుమారి మాట్లాడుతూ ఆర్టీసీలో ఉన్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ప్రోత్సహిస్తున్నామని పిడుగురాళ్ల డిపోకి మంచి ప్రోత్సాహం అందిస్తున్నామని అన్నారు అనంతరం క్లీనింగ్ కార్మికులకు నూతన వస్త్రాలు అందించారు. డిపో మేనేజర్ కోటేశ్వ రావునాయక్

వికసిత్ భారత్ శిక్షా అధీక్షక్ బిల్లు ప్రతులు దహనం

ప్రతులను దహనం చేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

యూనియన్ క్యాబినెట్ 'వికసిత్ భారత్ శిక్షా అధీక్షక్ బిల్లు 2025' ఆమోదాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తీవ్రంగా వ్యతిరేకిస్తోందని ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కమిటీ సభ్యులు భువన అన్నారు. ఆదివారం బిల్లు ప్రతులను సత్తెనపల్లి పట్టణంలో చేశారు. ఈ సందర్భంగా భువన మాట్లాడుతూ గతంలో 2018లో ప్రవేశపెట్టిన 'హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా' (హెచ్ఇసిఐ) బిల్లును, ఇప్పుడు 'వికసిత్ భారత్ శిక్షా అధీక్షక్' పేరు తో మార్చి యూనియన్ క్యాబినెట్ ఆమోదించడాన్ని స్టూడెంట్స్ ఫెడరే షన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) తీవ్రంగా వ్యతిరేకిస్తోందని అన్నారు. యుజిసి, ఏఐసిటిఈ, ఎన్‌సిటిఈ సంస్థల స్థానం లో హెచ్ఇసిఐ వంటి ఒకే నియంత్రణ సంస్థను తెచ్చి ఉన్నత విద్యా రంగాన్ని కేంద్రీకరించడమే ఈ బిల్లు లక్ష్యం అన్నారు. దీనివల్ల విద్య కేవలం ధనవంతులకు మాత్రమే అందుబాటులో ఉండే ఖరీదైన వస్తువుగా మారుతుందని అన్నారు.ఎస్ఎఫ్ఐ ఈ ఏకపక్ష చర్యను తీవ్రంగా ఖండిస్తోం దనీ, తక్షణమే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు లిఖిత, మనసా, పావని, ధరణి, అమృత, లక్ష్మి దేవి, సింధు, సునీత పాల్గొన్నారు.

జీవో ప్రతులు దహనం చేస్తున్న నాయకులు

జీవో ప్రతులు దహనం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాల్ని మార్పు చేస్తూ విడుదల చేసిన జీవోలను వ్యతిరేకిస్తూ ప్రజా సంఘాల కార్యకర్తల ఆధ్వర్యంలో మండలంలోని నార్నెపాడు గ్రామంలో జీవో ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు జి. బాలకృష్ణ, డి.అప్పారావు, పెద్దిరెడ్డి, నాయుడు నాగేశ్వరావు, కోటేశ్వరరావు, సాంబ శివరావు, కె.ప్రభాకరరావు, శరత్ బాబు పాల్గొన్నారు.

ఉత్సాహంగా స్టెమ్ ఎక్స్ పో-2025

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యార్థిని అభినందిస్తున్న నాగోతు ప్రకాష్‌రావు

నరసరావుపేట మండలం కేసానుపల్లి గ్రామంలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఆదివారం స్టెమ్ ఎక్స్‌పో ఉత్సాహంగా జరిగినట్లు స్కూల్ చైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాష్ రావు తెలిపారు. ఇలాంటి ప్రదర్శనల వలన విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చని అన్నారు. విద్యార్థులు సైన్స్, గణితం, ఇంజనీరింగ్, స్పేస్, రోబో టెక్నాలజీలలో ప్రాజెక్టులను రూపొందించారు. పర్యావరణానికి సంబంధించి చెట్ల పెంపకం, నీటి సంరక్షణ, నీటి పునర్వినియోగం, కాలుష్య నియంత్రణ, వైద్య రంగానికి సంబంధించి అంతర నిర్మాణ శాస్త్రం, శరీర ధర్మ శాస్త్రం, హిమో డయాలసిస్, రాకెట్ లాంచింగ్, సౌర శక్తి వినియోగం, రోబోటిక్స్ లో చేసిన ప్రదర్శనలు విద్యార్థులను ఆకట్టుకున్నాయని చెప్పారు. ఈ స్టెమ్ఎక్స్ పో 2025 సందర్శనకు పట్టణ ప్రముఖులు, డాక్టర్లు, తల్లిదండ్రులు, విద్యా ర్థులు సందర్శించారని తెలి పారు. స్కూలు డైరెక్టర్ నాగోతు సబిత, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏఎంఆర్ ఇగ్నైటెడ్ మైండ్స్ క్రీడా ఉత్సవాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంపెట్లూరివారిపాలెం గ్రామంలోని ఏఎంరెడ్డి స్మారక ఫార్మసీ కళాశాల ప్రాంగణంలో ఆదివారం ఏఎంఆర్ ఇగ్నైటెడ్ మైండ్స్ 2025 క్రీడోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.భార్గవ్‌భూషణ్‌రావు తెలిపారు. కార్యక్రమానికి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.తేజోమూర్తి హాజరై మాట్లాడుతూ క్రీడలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు పోటీతత్వం అలవడుతుందని తద్వారా అన్ని రంగాల్లో విద్యార్థులలో చైతన్యం పెంపొందుతుందన్నారు. కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలలో పాల్గొనేందుకు ఇటువంటి క్రీడా పోటీలు దోహదపడతాయని తెలిపారు. మహిళా విభాగంలో ఖోఖో, త్రోబాల్, క్యారమ్స్, చెస్, పురుషుల విభాగంలో కబడ్డీ, ఖోఖో, చెస్, క్యారమ్స్ పోటీలను నిర్వహించారు. మహిళ త్రోబాల్ పోటీలలో ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాల, చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాలు ఫైనల్స్ చేరగా, పురుషుల విభాగంలో ఖోఖో పోటీలలో ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాల, చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాల జట్టు సెమీ ఫైనల్‌కు చేరాయని ప్రిన్సిపాల్ తెలిపారు. మహిళల 100 మీటర్ల పరుగు పందెంలో సిమ్స్‌ఫార్మసీ కళాశాల విద్యార్థిని జె.ద్వారక మొదటిస్థానం, ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాల విద్యార్థిని టి.అశ్విని రెండవ స్థానంలో నిలిచింది. 100 మీటర్ల పురుషుల పరుగు పందెంలో మొదటి స్థానంలో కేసిరెడ్డి ఫార్మసీ కళాశాల విద్యార్థి బి.విజయ్, రెండవ స్థానంలో చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాల విద్యార్థి బి.పృథ్వీ నిలిచారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మల్లికార్జున్ డిప్లమా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.కృష్ణా రెడ్డి, కళాశాల డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ పావని, విభాగాధి పతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

నాగమణి దంపతులను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

అంకిత భావం, క్రమశిక్షణకు మారుపేరు ఐవి నాగమణి

ప్రజాశక్తి - మాచర్ల

పల్నాడులో 36 సంవత్సరాలుగా విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకొచ్చి, వారికి విద్యతో పాటు నైతిక విలువలు నేర్పించి, మంచి భవిష్యత్తుకు పునాది వేసిన గొప్ప గురువు ఐవి నాగమణి అని మండల విద్యాశాఖాధికారి అల్లి సురేష్ అన్నారు. ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ చేయనున్న కొప్పునూరు జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐవి నాగమణి ఉద్యోగ విరమణ వేడుక పట్టణంలోని నరిశెట్టి కల్యాణ మండపంలో జరిగింది. ముఖ్యఅతిథిగా అల్లి సురేష్ పాల్గొని మాట్లాడుతూ టీచర్‌గా, ప్రధానోపాధ్యాయురాలుగా వివిధ పాఠశాలల్లో పనిచేసిన నాగమణి తోటి ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ, పాఠశాలల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు విద్యార్థులకు అంకితభావంతో విద్యాబోధన చేశారన్నారు. డిప్యూటీ డిఇవో గాదె రామ కృష్ణారావు మాట్లాడారు. సన్మానగ్రహీత ఐవి నాగమణి మాట్లాడుతూ తల్లిదండ్రుల నుంచి వచ్చిన క్రమశిక్షణే తనను అంకిత భావంతో పని చేసేలా చేసిందన్నారు. ఈ ప్రాంతంలోనే చదువుకొని, ఇక్కడే ఉద్యోగం చేసి, రిటైర్డు అవటం ఆనందంగా వుందన్నారు. అనంతరం ఐవి నాగమణి, సత్యనారాయణ దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పాఠశాలల హెచ్ఎంలు, టీచర్లు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలి

ప్రజాశక్తి - కొల్లిపర

పేదల హక్కులను కాలు రాసి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విబిజి రాంజీ ఉపాధి బిల్లును రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఉపాధి చట్టం వల్ల రాష్ట్రాలపై భారం పెరిగి ఉపాధి పనులు ఆగిపోయే ప్రమాదం ఉందని తెలిపారు 2005 ఉపాధి హామీ పథకంలో పని డిమాండ్ ను బట్టి నిధులు కేటాయింపులు చేసే వారిని నేడు నిధులను బట్టి పనులు కేటాయింపు చేయడానికి కొత్త ఉపాధి బిల్లులో చేర్చారని ఇది కేవలం రాజకీయ ప్రయోజనం కోసమే ఉపయోగపడుతుంది తప్ప గ్రామీణ పేదలకు ఉపయోగపడదని తెలిపారు కేంద్ర ప్రభుత్వానికి ఇష్టం లేని రాష్ట్రాలకు నిధులు రాకుండా ఉండే అవకాశం ఉందని ఇది దుర్మార్గమని అన్నారు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములక శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వల్ల పని లేని రోజుల్లో గ్రామీణ పేదలకు పనులు దొరికాయని వలసలు తగ్గాయని నేడు వ్యవసాయంలో యాంత్రికరణ నేపథ్యంలో వ్యవసాయ కార్మికులకు పనులు లేకుండా పోయాయి అని వారికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం ఎంతో ఉపయోగకరంగా ఉందని అటువంటిది కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విబిజి రాంజీ బిల్లు వల్ల పనులు కోల్పోయే ప్రమాదం ఉందని మరల వలసలు పెరిగే పరిస్థితి ఉందని తెలిపారు అందువల్ల వెంటనే 2025 ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జిలుగు ముక్కంటి, పీకా ధనలక్ష్మి, పిల్లి గ్రేస్మ్మ ,బేతాళ శకుంతల, బేతాళ దానమ్మ, పిల్లి మాధవి పిల్లి లూదర్ పాల్గొన్నారు.

కొల్లిపర, మేడికొండూరులో నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలం సిరిపురం గ్రామంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం రద్దుచేసి డిబిజి రాంజీ పథకం తెచ్చినందుకు నిరసనగా గాంధీ బొమ్మ దగ్గర జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షుడు బొట్ట రామకృష్ణ ఆధ్వర్యంలో సిరిపురం గ్రామ కూలీలు మేట్లు నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో కె.వెంకటరావు, దుర్గం ఆంజనేయులు, ప్రత్తిపాటి నాగేశ్వరరావు, మేదర బుల్లి అబ్బాయి, థామస్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలి

ప్రజాశక్తి- తాడేపల్లి

మంత్రి నారా లోకేష్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు పట్టణంలో అర్హులైన పేదలకు రెండు సెంట్లు ఇంటిస్థలం ఇవ్వాలని సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గాదె సుబ్బారెడ్డి కోరారు. ఆదివారం ముగ్గురోడ్డులోని పేదలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇటీవల ఇళ్ల స్థలాల కోసం అర్జీలు అందజేసిన పేదలకు ప్రభుత్వ అధికారులు షీలు వేసి ఇచ్చిన కౌంటర్ ఫైల్స్ (రసీదు)ను వారికి అందజేశారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ పేదలందరూ ఐక్యంగా ఉండి ఇళ్ల స్థలాలు సాధించుకోవాలని చెప్పారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కు మేరకు పుట్టిన ప్రతి పౌరుడికి తినటానికి తిండి, కట్టుకోటానికి బట్ట, ఉండటానికి ఇల్లు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు వడ్డీ లేని రుణం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముగ్గు రోడ్డు ఏరియా శాఖ కార్యదర్శి దర్శనపు విజయ్ బాబు పాల్గొన్నారు.

సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలని బైకు ర్యాలీ

ప్రజాశక్తి- తాడేపల్లి

సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం సుందరయ్య నగర్, మహానాడు ప్రాంతాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన ప్రచార కార్యక్రమం స్థానికులను అలరించింది. మణిపాల్ హాస్పిటల్ వద్దనున్న సిఐటియు ఆటో స్టాండ్ వద్ద నుండి బయలుదేరిన బైక్ ర్యాలీ మహానాడు, సుందరయ్య నగర్ మీదుగా బత్తుల రాజు కార్యాలయం (సిఐటియు) వరకు సాగింది. వివిధ ప్రాంతాల్లో ఉన్నటువంటి సిఐటియు పథకాలను సందర్భంగా నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు మాట్లాడుతూ ఈనెల 31 నుండి 2026 జనవరి 4 వరకు విశాఖపట్టణం జరుగుతున్న సిఐటి యు అఖిలభారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని కాంక్షిస్తూ ఈరోజు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించిన కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. సిఐటియు మహాసభలు యావత్ భారత కార్మిక వర్గ ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి, రానున్న రోజుల్లో కార్మిక వర్గానికి దిశా నిర్దేశం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ మహాసభలకు మహానాడు, తాడేపల్లి పట్టణ ప్రాంతంలోని వివిధ రంగాల కార్మికులు ఉద్యోగులు జనవరి 4న చలో విశాఖపట్నం తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, నారిన నాగేశ్వరరావు, సిహెచ్ భుజంగరావు, చంద్రశేఖర్, వలి, నాగరాజు, నాని, ప్రభాకరు, చిన్నారావు, ఫణీంద్ర, శివ, ప్రభు,సుబ్బయ్య, గోవిందు, రమేషు, బొబ్బిలి రామారావు, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న నాయకులు

సన్మానిస్తున్న సభ్యులు

శాశ్వాత పరిష్కారానికి విశ్వసనీయ వైద్యం హోమియో

ప్రజాశక్తి - తెనాలి

పట్టణానికి చెందిన వాకర్స్ క్లబ్ తెనాలి 2 ఆధ్వర్యంలో హెూమియో వైద్యం పై ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్లబ్బు అధ్యక్షులు, జాతీయ అవార్డు గ్రహీత వేజళ్ల ఉమామహేశ్వర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర రాజు, డాక్టర్ ఎం. ఐశ్వర్య, కళావతి పాల్గొని సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉమామహేశ్వర్ మాట్లాడుతూ హెూమియో వైద్యం అనేది సహజమైన, సురక్షితమైన వైద్య విధానమన్నారు. డాక్టర్ వెంకటేశ్వర రాజు మాట్లాడుతూ శాశ్వతమైన ఫలితాలను అందించే ఒక విశ్వసనీయమైన వైద్య విధానం అని తెలిపారు. కార్యక్రమంలో ఆర్.ఆనందరావు, జి.మురహరిరావు, జి.భుజంగరావు, దేవాభక్తుని ఉమామహేశ్వరరావు , అనూరాధ, పద్మశ్రీ, ప్రసన్నలక్ష్మి, కె.పూర్ణ చంద్ర రావు, పలువురు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

అవోపా ఆధ్వర్యంలో పేదలకు పెన్షన్లు పంపిణీ

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక అరండల్‌పేటలోని అవోప కార్యాలయంలో ఆదివారం అవోపా అధ్యక్షులు కేవీ బ్రహ్మం అధ్యక్షతన 108 మంది పేదలకు పెన్షన్లు, నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులు శ్రీమేధా విద్యాసంస్థల డైరెక్టర్ అన్నా నందకిషోర్, ప్రముఖ లివర్, జీర్ణకోశ వ్యాధుల వైద్యులు డాక్టర్ ఊటుకూరి సురేష్, యేలూరి నరసింహారావు పాల్గొన్నారు. అన్నా నందకిషోర్ మాట్లాడుతూ ఆవోపా ఆధ్వర్యంలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని, అవోపా ద్వారా చేసే సేవాకార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపినారు. డాక్టర్ ఊటుకూరి సురేష్ మాట్లాడుతూ వృద్ధులకు వచ్చే వివిధ రకాల లివర్ , జీర్ణకోశ సమస్యల గురించి వివరించి సమస్యలకు పరిష్కార మార్గాలను సూచించారు. ౖబద్ధులు ప్రతిరోజు సాత్విక ఆహారము తీసుకోవాలని, కుటుంబ సభ్యులతో, స్నేహితులతో ఎక్కువ సమయం గడపాలని యోగా, నడక ద్వారా వివిధ రకాల సమస్యలను నివారించవచ్చునని తెలిపినారు. యేలూరి నరసింహారావు మాట్లాడుతూ ప్రతినెల వృద్ధులకు వైద్య పరీక్షలు జరిపి, ఉచితంగా మందులు ఇవ్వడం, ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం కోటి రూపాయల వరకు స్కాలరిషిప్‌లు ఇవ్వడం అభినంద నీయమని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి రాధాకృష్ణయ్య, ట్రెజరర్ మహంకాళి శ్రీనివాసరావు, మద్ది సాయిరమేష్, మట్టుపల్లి రవికుమార్, కాళంగి శ్రీనివాసరావు, స్వామిగుప్త, డాక్టర్ నీలిమ, కోటి రత్నం, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న డాక్టర్స్ నందకిషోర్, డాక్టర్ సురేష్

జగన్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం

టజాశక్తి - పెదకాకాని

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజుని పురస్కరించుకొని ఆదివారం మండల పార్టీ శ్రేణులు పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. పొన్నూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జ్ అంబటి మురళీకఅష్ణ నాగార్జున యూనివర్సిటీ నుండి ర్యాలీగా వచ్చి పెదకాకాని కూడలిలో కేక్ కట్ చేసి వెనిగండ్ల గ్రామంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ ప్రభుత్వం ప్రజలకు పారదర్శకత చూపడం లేదని, ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేసే కార్యక్రమంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎం.మల్లికార్జున్ రెడ్డి, జడ్పిటిసి గోళ్ళ జ్యోతి ,సర్పంచులు గోళ్ళ స్వరూపరాణి, శ్రావణి, సీనియర్ నాయకులు ఉయ్యూరు సతీష్ రెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దల ప్రకాష్,బిసి సెల్ నాయకులు వేణు,బ్రహ్మం మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

హాస్టర్‌ను తనిఖీ చేస్తున్న బాలకోటయ్య

దేహం ఆరోగ్యంగా ఉంటేనే చదువొస్తోంది..

ప్రజాశక్తి - మంగళగిరి

పరిసరాల పరిశుభ్రతతో పాటు దేహం కూడా ఆరోగ్యంగా ఉంటేనే మంచి ఆలోచనలు, మంచి చదువు వస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య స్పష్టం చేశారు. ఆదివారం మంగళగిరిలోని ఎస్సీ బాలికల, బాలుర హాస్టల్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లల సంఖ్య, మెనూ అమలు, భద్రత, చదువు వంటి అంశాలపై విద్యార్థులతో చర్చించారు. బట్టలు శుభ్రంగా ఉండాలని, తల దువ్వుకోవాలని, గోళ్ళు తీసేయాలని ఇలా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకుంటే మనస్సు ప్రశాంతంగా ఉంటుందని, చికాకులు ఉండవని వివరించారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్ళ నుంచి ఎందరో ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు అయ్యారని వివరించారు. హాస్టల్స్ లో ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని బాలకోటయ్య విద్యార్థులను కోరారు.

పురస్కారం అందుకుంటున్న పద్మనాభ శర్మ

వెంకటేశ్వరగుప్త జీవిత సాఫల్య పురస్కారం భాగవతులు పద్మనాభ శర్మకు ప్రధానం

ప్రజాశక్తి - తెనాలి

పట్టణానికి చెందిన హరికథ ఆచార్య తెలనాకుల వెంకటేశ్వర గుప్తా 114వ జయంతి వేడుక, భాగవతారిణి మామిడి సరస్వతి సంస్మరణ సభను పట్టణానికి చెందిన హరికథ బుర్రకథ కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మారిస్పేట బాలా త్రిపుర సుందరి సమేత చంద్రమౌళి స్వామి వారి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రేడియో టీవీ ఏ గ్రేడ్ ఆర్టిస్ట్ విన్నకోట రామకుమారి భక్తి సంగీత కార్యక్రమం నిర్వహించారు. అలాగే భాగవతారిణి వసంత యామిని పార్వతీ జననం హరికథ, భాగవతారిణి మల్లెల సరోజమ్మ బ్రహ్మంగారి కళ్యాణం హరికథ, భాగవతారిణి టి దివ్యసాయి శివ బిక్షాటన హరికథ, రాజు బుర్రకథ బృందం ఆధ్వర్యంలో బుర్రకథ, బుర్రా పద్మనాభ శర్మ ఆధ్వర్యంలో హరికథ, పట్టణానికి చెందిన ఏ వెంకటలక్ష్మి కూచిపూడి నృత్య కళాకేంద్రం ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శనలు చేశారు. ఈ సందరరేగా వెంకటేశ్వర గుప్తా జీవిత సాఫల్య పురస్కారాన్ని భాగవతులు పద్మనాభ శర్మకు అందించారు. కార్యక్రమంలో టి వెంకటరమణ రవు, కె అక్కేశ్వరరావు, ఎన్ రాంబాబు, ఎన్.సాయిచరణ్, కె.బ్రహ్మంరాజు, చావలి శ్రీనివాసరావు, ఎం.నగధర్‌రావు, ఎ.లక్ష్మీనారాయణ, ఎస్ నాగేంద్ర ప్రసాద్, నాగమల్లేశ్వరరావు, ఈశ్వర శర్మ, పలువురు కళాకారులు పాల్గొన్నారు.

జగన్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం

ప్రజాశక్తి - పెదకాకాని

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజుని పురస్కరించుకొని ఆదివారం మండల పార్టీ శ్రేణులు పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు.పొన్నూరు నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ అంబటి మురళీకఅష్ణ నాగార్జున యూనివర్సిటీ నుండి ర్యాలీగా వచ్చి పెదకాకాని కూడలిలో కేక్ కట్ చేసి వెనిగండ్ల గ్రామంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎం.మల్లికార్జున్ రెడ్డి, జడ్పిటిసి గోళ్ళ జ్యోతి, సర్పంచులు గోళ్ళ స్వరూపరాణి,శ్రావణి,సీనియర్ నాయకులు ఉయ్యూరు సతీష్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దల ప్రకాష్,బిసి సెల్ నాయకులు వేణు,బ్రహ్మం మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్స్‌పోలియో విజయవంతం

చిన్నారి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే ఆంజనేయులు

ప్రజాశక్తి -వినుకొండ

అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 ఏళ్ల లోపు చిన్నారుల్లో పోలియో వ్యాధి నియంత్రణకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని ప్రభుత్వ చీఫ్‌విప్, సీనియర్ శాసన సభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. పల్స్‌పోలియో కార్య క్రమంలో భాగంగా వినుకొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఆయన చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిడిసిసిబి ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, ఆరోగ్యశాఖ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దాచేపల్లి

రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం నిర్వహిస్తున్న పల్స్ పోలి యో కార్యక్రమంలో భాగంగా దాచేపల్లి మండలంలో 7008 మంది 5సంవత్సరాల లోపు చిన్నారులు ఉన్నారని మండ లంలో 92శాతం పల్స్ పోలియో నమోదయిందని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సాహిన్‌సుల్తానా తెలి పారు.మెడికల్ అధికారి మధు, ఆరోగ్య విస్తరణాధికారి డి.పట్టాభి, నలుగురు సూపర్‌వైజర్లు, 30మంది వైద్య సిబ్బంది, 60 మంది ఆశావర్కర్లు, 50మంది అంగన్‌వాడీలు పాల్గొన్నారని తెలిపారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలంలో 6896 మందికి గాను 6578 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధి కారి కె.శివలీల తెలిపారు. సత్తెనపల్లి మండలం ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని 35 పల్స్‌పోలియో కేం ద్రాలు, రెండు మొబైల్ బూతుల ద్వారా పోలియో చుక్కలు వేసినట్లు చెప్పారు 95.4శాతం నమోదై నట్లుపేర్కొన్నారు. సిహెచ్ ఓ.మీనాక్షమ్మ, ఆరోగ్య విస్తరణ అధికారి పి.శ్రీని వాసరావు, రూరల్ సూపర్వైజర్లు ఆశీర్వాదమ్మ, జి. నరసింహా రావు, ఎండి రహమాన్, ఫార్మ సిస్టు ఐశ్వర్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వెల్దుర్తి

చిన్నారుల ఆయువు పల్స్‌పోలియో అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ఆదివారం మండలంలోని వెల్దుర్తి, ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో శిబిరాలను సంద ర్శించి పిల్లలకు పోలియో వాక్సిన్ చుక్కలను అందజేశారు. డాక్టర్ లక్ష్మీ ప్రసన్న, ఏఎన్ఎం వేముల దుర్గ, సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- పెదకూరపాడు

పోలియో రహిత సమాజ స్థాపనే లక్ష్యమని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా టిడిపి కార్యదర్శి అర్తి మళ్ల రమేష్ అన్నారు. ఆదివారం పెదకూరపాడు నాగమల్లే శ్వరస్వామి ఆలయం వద్ద, లగడపాడు బస్టాప్ వద్ద టిడిసి మండల అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, పెదకూరపాడు సీహెచ్సీ డైరెక్టర్ అంద్ర ప్రసాద్‌తో కలిసి చిన్నారులకు పోలి యో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిండైన జీవితానికి రెండు చుక్కలే బలమన్నారు. పోలియో రహిత సమాజం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ప్రజాశక్తి - మాచర్ల

రెండు చుక్కల పోలియో నివారణ వాక్సిన్‌తో చిన్నారు లకు ఆరోగ్యకరమైన జీవితం ప్రసాదించవచ్చునని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. పట్టణంలోని గౌడ కాలనీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో శిబిరాన్ని ఆయన సందర్శించారు. కార్యక్రమంలో వైద్యారోగ్య సిబ్బంది, మున్సిపల్ అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పల్స్ పోలియోపై ప్రజలకు అవగాహన కల్పించాలని పిల్లలకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించా లని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని 21 22 వార్డుల పరిధిలో నిర్వ హించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొ న్నారు. పట్టణ, మండల అధ్యక్షులు పిల్లి చెన్నారావు, గండికోట వెంకటేశ్వర్లు కూటమి నాయకులు పాల్గొన్నారు.

పురస్కారం అందుకున్న మండే సుబ్రహ్మణ్యం

కవి మండే సుబ్రహ్మణ్యం కు గోదావరి పురస్కారం

ప్రజాశక్తి పొన్నూరు

బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈసందర్భంగా తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో కందుకూరి వీరేశలిం గం ఆస్తిక కళాశాల వై జంక్షన్ డిగ్రీ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభు త్వ భాషా సాంస్కృతిక శాఖ, విశ్వసాహితీ కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన జాతీయ శతాధిక కవి సమ్మేళ నం నిర్వహించారు. గోదావరి కవితా తరంగాలు వారి ఆహ్వా నం మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లా అమర్తలూరు మండలం, బోడ పాడుకు చెందిన ప్రముఖ ఉత్తమ కవి, తెలుగు తేజం, సాహితీ రత్న బిరుదాంకితులు మండే సుబ్రహ్మణ్యం పాల్గొ న్నారు. "నాన్నే నా దైవం" అనే తన స్వీయ కవిత గానం చేసి రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన సుమారు 200కు పైగా కవులలో తెలుగు భాషా సాహిత్యంలో నాన్న గొప్పతనాన్ని తెలియ జేసి సుస్థిర స్థానాన్ని నిలిపి అందరి హృదయాలను ఆకట్టుకుని ప్రత్యేకమైన ఆదరణ పొందారు. ముఖ్య అతిథిగా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీత గజల్ శ్రీనివాస్ శాసనసభ్యులు భక్తుల బలరామకృష్ణ పాల్గొనగా సంస్థ ఛైర్పర్సన్ కొల్లి రమా వతి చేతుల మీదుగా ప్రముఖ కవుల సమక్షంలో ఘన సాహితీ సత్కారం పొందారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

రక్తదానం చేస్తున్న యువకులు

మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భం గా ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రంలో ప్రత్తిపాడు మండల కన్వీనర్ చల్లా హనుమంత్ యాదవ్ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. నియోజక వర్గ ఇంచార్జ్ బాలసాని కిరణ్ కుమార్ కార్యక్రమంలో పాల్గొని దాతలకు ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు మండల ప్రత్తిపాడు గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆంజనేయులు, వైద్యులు

అందుబాటులో అంజిరెడ్డి హాస్పిటల్ వైద్యసేవలు

ప్రజాశక్తి-ఈపూరు

మెరుగైన కార్పొరేట్ వైద్యాన్ని తక్కువ ఖర్చుతో డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ పేదలకు అందిస్తోందని ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మండ లంలోని ముప్పాళ్ళ గ్రామంలో డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం జీవి ప్రారం భించారు. ఆయన మాట్లాడుతూ అంజిరెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పేదలకు చేరువలోనే అన్ని రకాల వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. శిబిరంలో 350 మంది కి ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. జనరల్ ఫిజీషియన్, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ వైద్యులు వీరవల్లి వేణు, టిడిపి సీనియర్ నాయకులు వీరవల్లి వర దయ్య, చిన్న, మధ్య తరహా పరిశ్రమల బోర్డు డైరెక్టర్ రావర్ల జగ్గారావు, ఈపూరు సొసైటీ అధ్యక్షులు వి.హనుమయ్య, పారిశ్రామికవేత్త మోదుగుల సత్యం పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న షేక్ షకీలా దస్తగిరి, తదితరులు

పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - వినుకొండ

ప్రముఖ స్వాతంత్య్ర పోరాట వీరుడు, బ్రిటీష్ ముష్కరులను ముప్పతిప్పలు పెట్టిన విప్లవకారుడు అల్లూరి సీతారామరాజు అని వినుకొండ మునిసిపల్ ఛైర్మన్ షేక్ షకీలా దస్తగిరి అన్నారు. విద్యా వంతుల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మునిసిపల్ కార్యాలయ ప్రాంగణంలో ప్రముఖ చరిత్ర రచయిత సయ్యద్ నశీర్ అహమ్మద్ రచిం చిన "అల్లూరికి అండగా నిలిచిన ఫజలుల్లాఖాన్, షేక్ మదీనా" అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఏ సాలార్ అధ్యక్షత వహించిన ఈ కార్య క్రమంలో షేక్ షకీలా, సీనియర్ న్యాయవాదులు పి. జె. లూకా, సి.హెచ్.ఎన్.ఎల్.మూర్తి మాట్లాడుతూ మన్యం అడవులను కేంద్రంగా చేసుకొని గిరిజనులను చైతన్యం చేయడం ద్వారా బ్రిటీష్ ముష్కరులను నిద్రలేకుండా చేసిన సీతారామ రాజుకు ఫజలుల్లా ఖాన్, షేక్ మదీనా అండగా నిలిచిన విషయం జగద్విదితమన్నారు. సాహిత్యాభిమానులు, విద్యా వంతుల వేదిక సభ్యులు పాల్గొన్నారు.

వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టండి

ప్రజాశక్తి - మాచర్ల

కొన్ని దశాబ్దాలుగా పల్నాడు ప్రాంత వాసులకు కలగా మిగిలిన వరికపూడిశెల ప్రాజెక్టు పనులు ప్రారంభించి నిర్మా ణం చేపట్టాలని సిపిఐ పల్నాడు జిల్లా సెక్రెటరీ మారుతి వర ప్రసాదరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిపిఐ కొమెరా వీరాస్వామి భవన్‌లో జరిగిన ఏరియా కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మారుతీ వరప్రసాదరావు మాట్లాడుతూ పల్నాడు ప్రాంత వాసులకు వరికపూడిశెల ప్రాజెక్టు కలగా మిగిలిందన్నారు. సమసమాజ నిర్మాణం కోసం పోరాడిన ఘనత కమ్యూనిస్టు లకే దక్కుతుందన్నారు. సమావేశంలో ఏరియా సెక్రటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి, మాచర్ల, దుర్గి, రెంటచింతల, కారంపూడి మండల సెక్రటరీలు మిద్దెపోగు బాబురావు, కాశా శివయ్య, కేతావత్ రంగనాయకులు, షేక్ సైదా మేక పోతుల చిన్న కోటిరెడ్డి, పూర్ణచంద్రరావు, సిహెచ్ అమ రేశ్వరరావు, కె.వీరాచారి పాల్గొన్నారు.

ప్రత్యేక ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

పెండింగ్ బయోమెట్రిక్ అప్డేట్స్ కొరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ డి.వేణు బాబు తెలిపారు. నవంబర్లో నిర్వహించిన ఆధార్ స్పెషల్ క్యాంపుల కొనసాగింపుగా ఈనెల 22 నుండి 24 వరకు ప్రత్యేక ఆధార్‌క్యాంపులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పట్టణం లోని కిడ్స్ పాఠశాల, కెపిటి సమీపంలోని సెయింట్ ఆన్స్ బాలికల ఉన్నత పాఠశాల, పాత ఊరు శ్రీ హర్ష ఇంగ్లీష్ మీడి యం స్కూల్లో ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేశామని తెలి పారు. పిల్లలు, విద్యార్థులు బయో మెట్రిక్ అప్డేట్ మిగిలి ఉన్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ప్రపంచ శాంతి కోసం ఏసుక్రీస్తు బోధనలు అనుసర ణీయమని మాచర్ల పట్టణ సిఐ టి.వెంకటరమణ అన్నారు. మాచర్ల మండలం కొత్తూరు లూథరన్ చర్చిలో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. వేడుకలకు మాచర్ల పట్ట ణ సిఐ వెంకటరమణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రభుదాస్ పలువురు పాల్గొన్నారు.

కొనసాగుతోన్న ఎంబుక్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి -మంగళగిరి

తాడేపల్లి ఎం-బుక్ కార్మికులను నైట్ డ్యూటీలో కొనసా గించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మంగళగిరి తాడేపల్లి కార్పో రేషన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళగిరి కార్పొరేషన్ కార్యాల యం ఎదుట జరుగుతున్న నిరసన కార్యక్రమం ఆది వారం నాటికి మూడో రోజుకు చేరింది. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్. చెంగయ్య, సిఐటియు నాయకులు బి.వెంకటే శ్వర్లు మాట్లాడుతూ ఎం బుక్ కార్మికులను పగలు డ్యూటీల కు రావాలని కాంట్రాక్టర్లు ఒత్తిడి తీసుకురావడం దారుణం అన్నారు. కార్పొరేషన్ అధికారులు స్పందించి నైట్ డ్యూటీ లను కొనసాగించాలని కోరారు. నాలుగేళ్ల కిందట చేసు కున్న ఒప్పందాన్ని అమలు చేయాలని కోరారు. యూని యన్ నాయకులు జయమ్మ, కనకదుర్గ, పార్వతి, వాసంతి కుమారి పాల్గొన్నారు.

నేడు మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి - వినుకొండ

ఐదేళ్లలో 20 లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉద్యో గాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు తెలిపారు. సోమవారం వినుకొండ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న జాబ్‌మేళాలో సుమారు 35కు పైగా ప్రముఖ కంపెనీలు హాజరవుతు న్నట్లు తెలిపారు. అవసరమైన ఆధార్, విద్యార్హత సర్టిఫికె ట్లు, ఫోటోలు, బయోడేటాతో నేరుగా ఇంటర్వ్యూలకు హాజ రు కావాలని ఆయన కోరారు.

వృత్తిదారులకు రోటరీ సాయం

ప్రజాశక్తి మంగళగిరి

రోటరీ డిస్ట్రిక్ట్-3150 గవర్నర్ ఎస్.వి.రామ్‌ప్రసాద్ అధికారిక పర్యటనలో భాగంగా మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పేద ఇస్త్రీ వృత్తిదారులకు ఉచితంగా ఎల్‌పీజీ ఆధా రిత ఇస్త్రీ పెట్టెలను పంపిణీ చేశారు. ఆదివారం గణ పతి నగర్‌లోని వీజే జూనియర్ కాలేజీ ఆవరణలో గవర్నర్ ఎస్.వి. రామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో చేపట్టారు.రామ్‌ప్రసాద్ మాట్లాడుతూ ఎల్‌పీజీ ఇస్త్రీ పెట్టెల వినియోగంతో జీవనం సాగించే వారికి నెలకు సుమారు రూ.2వేల వరకు ఇంధన వ్యయం ఆదా అవుతుందని తెలిపారు. బొగ్గు వినియోగం తగ్గడంతో బట్టలపై మసి అంటకుండా వృత్తి నాణ్యత పెరిగి ఆదాయం మెరుగయ్యే అవకాశాలు ఉన్నాయని పేర్కొ న్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూర్వ జిల్లా గవ ర్నర్ అన్నే రత్నప్రభాకర్, అసిస్టెంట్ గవర్నర్ పూర్ణ చందు పాల్గొన్నారు. మంగళగిరి రోటరీ క్లబ్ అధ్యక్షుడు ప్రేగడ రాజశేఖర్, క్లబ్ కార్యదర్శి పరేపల్లి నిరంజన్ గుప్తా, సేవా ప్రాజెక్ట్ డైరెక్టర్ సి. గోపాల్, ఛార్టర్ ప్రెసిడెంట్ అనిల్

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుల్లారావు

సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ద్వేషించేవారిని కూడా ప్రేమించాలని చెప్పిన మహోన్న తుడైన ఏసు జన్మదినాన్ని క్రిస్మస్ పర్వదినంగా జరుపుకుం టున్నామని, ఆ ప్రభువు ఆశీస్సు లతో అందరూ ఆనందంగా ఉండాలనే గొప్ప సందేశాన్ని ఈ పండుగ తెలియ చేస్తోందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆదివారం స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్‌లో టీడీ పీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో కోలాహలంగా నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి, చిన్నారులకు తినిపించి వేడుకల్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుత వ్యక్తిగత విద్వేషాలు, వైషమ్యాలు, పరనిందల్ని ప్రభువు మెచ్చడ న్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ తోట రాజా రమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్మోహన్, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్య క్షులు మద్దూరి వీరారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ పిల్లి కోటేశ్వ రరావు, టీడీపీ రాష్ట్ర నాయకులు ఇనగంటి జగదీష్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్య క్షులు కొండా వీరయ్య, పట్టణ అధ్యక్షులు కుల్లి చిన్న బాబు, మున్సి పల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

తాడేపల్లిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న కొమ్మారెడ్డి కిరణ్, పెదనందిపాడులో పోలియో చుక్కలు వేస్తున్న వైద్య సిబ్బంది, పోలియో చుక్కలు వేస్తున్న తెనాలి చైర్ పర్సన్ రాధిక

పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలని

ప్రజాశక్తి – తాడేపల్లి రూరల్

పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలని టిడిపి తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ అన్నారు. ఎంటిఎంసీ పరిధిలోని గుండిమెడ గ్రామంలో ఆదివారం ఉదయం చిన్నారులకు పోలియో చుక్కల కార్యక్రమాన్ని టిడిపి తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ పోలియో రహిత రాష్ట్రంగా అభివృద్ధి చెందాలి అంటే చిన్నారులకు తల్లిదండ్రులు పసి వయసు లోనే తగు జాగ్రత్తలు తీసుకొని పోలియో మహమ్మారి నుండి కాపాడుకునేందుకు విధిగా పోలియో చుక్కలు వేయించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి తాడేపల్లి మండల ఉపాధ్యక్షులు గుండి మెడ రమేష్ బాబు, టిడిపి గ్రామ అధ్యక్షులు చిగురుపాటి సుబ్బారావు, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి నామ తోటి రాంబాబు, అనుమోలు వీరాంజనేయ ప్రసాద్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కుంచనపల్లిలో..

ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం గ్రామ టిడిపి, జనసేన అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, మేకల రాజా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, జనసేన గ్రామ అధ్యక్షులు మేకల రాజా, టీడీపీ గ్రామ ప్రధాన కార్యదర్శి బిరుదుగడ్డ రమేష్, అమ్మిశెట్టి సుధీర్, ఆశా వర్కర్లు కే శ్యామల, కె.భారతి, పద్మ, అంగన్‌వాడీ టీచర్లు టి.దయామణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి – మంగళగిరి

స్థానిక గణపతి నగర్‌లోని ఇందిరానగర్ యూపీహెచ్సీలో ఆదివారం హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర పద్మశాలియ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య హాజరై పిల్లలకు పోలియో చుక్కలు వేసి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూష, ఎంపీహెచ్ఎస్ సాగర్, టీడీపీ నాయకులు గుత్తికొండ ధనుంజయరావు, గోవాడ దుర్గారావు, కోసూరి రాజశేఖర్, హెల్త్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. స్థానిక వీవర్స్ కాలనీ ఎంటిఎంసీ హైస్కూల్లో ఇందిరానగర్ యూపీహెచ్సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూష పిల్లలకు పోలియో చుక్కలు వేసి కేంద్రాన్ని ప్రారంభించారు.

ప్రజాశక్తి – పెదనందిపాడు

మండలంలోని అన్ని గ్రామాలలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. మండల వైద్యాధికారులు డాక్టర్ బి.ప్రియంవద, డాక్టర్ ఎస్. నందకుమార్, సిహెచ్ఓ ప్రసాద్ స్వామి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పెదనందిపాడు గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పెదనందిపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావి శివరామకృష్ణయ్య, ప్రత్తిపాడు నియోజకవర్గ ఐటీడీపీ కార్యదర్శి దివ్వి నాగరాజు, పెదనందిపాడు యూనిట్ ఇన్‌చార్జి నూతి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి – ఫిరంగిపురం

పోలియో రహిత సమాజం మనందరి లక్ష్యమని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సిహెచ్ఓ)పల్లపాటి లింగరాజు యాదవ్ పిలుపునిచ్చారు. మండలంలోని నుదురుపాడు గ్రామంలో మొబైల్ టీం వాహనం ద్వారా నుదురుపాడు మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో పోలియో వ్యాక్సిన్ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఎన్. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి – పెదకాకాని

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం జరిగింది. 4516 మంది చిన్నారులు ఉండగా 423 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని డాక్టర్ ప్రవీణ దీప్తి తెలిపారు. ఉప సర్పంచ్ వలివేటి మురళీ కృష్ణ, గుంటూరు జిల్లా వైద్య అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి,జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఏ.శ్రావణ్ బాబు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి – తెనాలి

పోలియో చుక్కల కార్యక్రమం పట్టణంలో విజయవంతమైంది. పురపాలక సంఘం పరిధిలోని ఆలపాటి వెంకటరామయ్య మునిసిపల్ స్కూల్‌లో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాలపటి హరిప్రసాద్, అత్తోట నాగవేణి, మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు, ఎంహెచ్ఓ డాక్టర్ ఏసుబాబు, కౌన్సిలర్ గెడ్డటి సురేంద్ర, పలువురు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

ప్రత్తిపాడులో శాఖాహార ర్యాలీ

ప్రజాశక్తి – ప్రత్తిపాడు

ప్రపంచ ధ్యాన దినోత్సవ సందర్భముగా ప్రత్తిపాడు పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ మూవ్మెంట్ అధ్యక్షుడు పొనకల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన మహా కరుణ శాకాహార ర్యాలీనీ గ్రామ అభివృద్ధి కమిటీ మెంబర్ కాకాని సురేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మునిపల్లె శ్రీనివాసరావు, కార్యదర్శి పర్చూరు గాంధీ, సహాయ కార్యదర్శి సుజాత, ట్రెజరర్ వెంకటేశ్వరరావు, కార్యనిర్వ సభ్యులు సత్యనారాయణ, సురేష్ బాబులతో పాటు ధ్యానులు, పిరమిడ్ మాస్టర్స్,ప్రజలు పాల్గొన్నారు.

పలువు సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి – తెనాలి

స్థానిక 15వ వార్డు డిపో సెంటర్లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జగన్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే అన్నా బత్తుని శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ తాడి బోయిన రాధిక ,వైస్ చైర్మన్ మలేపాటి హరిప్రసాద్ ,కౌన్సిలర్ పేరం సంజీవరెడ్డి, కె.యశోద, చెన్ను శ్రీనివాసరావు, సుంకర కొండలరావు, మామిడాల సుమన్, పార్వతి, బండారు పాప, రెడ్డి పార్వతి, చిన్ని, అద్దేపల్లి లక్ష్మణ్ శాస్త్రి, ముత్తం శెట్టి పెద్ద కొండయ్య పాల్గొన్నారు.

అజయ్ కుమార్ మఅతి

ప్రజాశక్తి- తాడేపల్లి

విభిన్న ప్రతిభావంతుల తాడేపల్లి మండల అధ్యక్షుడు పిన్ని బోయిన అజయ్ కుమార్ ఆదివారం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో మృతి చెందారు. పిన్ని బోయిన అజయ్ కుమార్ విభిన్న ప్రతిభావంతుల సంఘానికి అధ్యక్షులుగా కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్నారు. ఆయన మృతి వార్త తెలియగానే పట్టణంలోని వివిధ రాజకీయ పార్టీ నాయకులు, వివిధ విభిన్న ప్రతిభావంతుల సంఘం నాయకులు, కార్యకర్తలు సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. సోమవారం ఉదయం 10 గంటలకు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు.

పెదనందిపాడులో మాట్లాడుతున్న బలసాని కిరణ్, ఇప్పటంలో కేక్ కట్ చేస్తున్న మున్నంగి వివేకానందరెడ్డి

ఘనంగా వై.ఎస్.జగన్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి – పెదనందిపాడు

మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పెదనందిపాడు లో మండల కన్వీనర్ షేక్ ఖాసిం పీరా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి బలసాని కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజారంజక పాలనతో, అదుతే సంక్షేమ పథకాలతో పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత జగన్ అని తెలిపారు. మండల వైసిపి కార్యాలయంలో కేక్ కటింగ్ చేశారు. అనంతరం పేదలకు దుస్తులు, పండ్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు వరగాని గ్రామంలో సీనియర్ నాయకులు, మాజీ పిఎసిఎస్ ఛైర్‌పర్సన్ కూరేటి భూషయ్య కేక్ కటింగ్ నిర్వహించి జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు దివ్వి నాగేశ్వరరావు, చెరుకూరి సాంబశివరావు, సర్పంచ్ దాసరి పద్మారావు, జంపని సంజీవరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజాశక్తి – తాడేపల్లి రూరల్

ఇప్పటంలో వై.ఎస్.జగన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర మున్సిపల్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ మున్నంగి వివేకానంద రెడ్డి, వీరంకి హరిబాబు, లచ్చి తులసీదాస్, లచ్చి వెంకటేశ్వర్లు, మోదుగుల బ్రహ్మారెడ్డి, మున్నంగి విష్ణువర్ధన్ రెడ్డి, ఎం.మధు, వి.గోపి, వి.సాయి, నాగార్జున, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి – తాడికొండ

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను తాడికొండ మండలంలో ఘనంగా నిర్వహించారు. తాడికొండ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు ఆధ్వర్యంలో అడ్డరోడ్డు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి రక్తదాన శిబిరంలో నిర్వహించారు. కార్యక్రమంలో పోతిన మహేష్, మండల పార్టీ అధ్యక్షులు పోలారెడ్డి, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి – పొన్నూరు

వికలాంగులని కాదు వారిని విభిన్న ప్రతిభావంతులని పిలవాలని మార్కెటింగ్ యాడ్ మాజీ చైర్మన్ మాదాల వెంకటేశ్వరరాదవు పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతు దినోత్సవ వేడుకల్లో భాగంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక నేతాజీ నగర్ పురపాలక ఉన్నత పాఠశాలలో ఆదివారం దుప్పట్ల పంపిణీ చేశారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ మహిళా అధ్యక్షురాలు కొల్లి మాధవి, మాదాల వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ సందర్భంగా అతిథులచే కేక్ కట్ చేయించి వికలాంగులకు పంచటం జరిగింది. అనంతరం దాతల సహకారంతో వికలాంగుల హక్కుల పోరాట సమితి ద్వారా 200 మంది వికలాంగులకు దుప్పట్లు భోజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సహస్ర లింగేశ్వర స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ జిఎంఎస్ గుప్తా, రోటరీ క్లబ్ సభ్యులు ఎన్ మేఘనాథ్, కే రామకఅష్ణ, రామారావు, తోట భాను, పాములపాటి రవీంద్రనాథ్, రాజేంద్ర చౌదరి, నవ్యాంధ్ర వికలాంగుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా, భావపురి వికలాంగుల సేవా సంఘ అధ్యక్షులు జి.ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

383వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి

న్యాయంగా తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు ఆదివారం నాటికి 383వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను కార్మిక నాయకులు కూరపాటి స్టీవెన్, ఏఐఎఫ్‌టీయూ న్యూ నాయకుడు కొర్రపాటి ఆదినారాయణ, కార్మికులు తుపాకులనాగేశ్వరావు, షైకసుభాని, ఎం.గురవయ్య, సుబ్బారావు ప్రారంభించారు. దీక్షల్లో ముసలాసాంబశివరావు, దామవరపు నాగేశ్వరావు, బొందలపాటి నవనీతమ్మ, వేమ రిబ్కా, వేముల లక్ష్మి కూర్చున్నారు. కార్యక్రమంలో వై.సాంబశివరావు, ఎం.ఆశీర్వాదం, డి.అంకయ్య, షేక్ ఖాశిం, బి.లూథర్‌రాజు, డి.శ్రీనివాసరావు, బి.సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

చదరంగంతో విద్యార్థుల్లో మానసిక ఎదుగుదల

ప్రజాశక్తి – తాడికొండ

చదరంగం ఆటని ఆడటం వల్ల విద్యార్థులలో మానసికంగా ఎదుగుదల మరియు ఏకాగ్రత పెరుగుతుందని చలపతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ వై.వి.ఆంజనేయులు తెలిపారు. చలపతి కాలేజీ ఆఫ్ ఫార్మసీ మోతడక కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి ఓపెన్ చెస్ కాంపిటీషన్ ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇటువంటి ఆటల పోటీలను భవిష్యత్తులో నిర్వహించి పిల్లల ఏకాగ్రత పెరుగుదల మానసిక వికాసం పెంపొందించే విధంగా తన వంతు సహకారం పిల్లలకి అందిస్తానని తెలిపారు. విజేతలకు శ్రీ ఆనంద్ వింగ్స్ అండ్ ఏపీసిఎ అకాడమీ వారు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నల్లాని వెంకట రామారావు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన యోధుడు పోలేశ్వరరావు

ప్రజాశక్తి – తెనాలి

పోస్టల్ శాఖలో ఉద్యోగం బాధ్యతలు నిర్వహిస్తూనే, ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన యోధుడు పొట్టి పోలేశ్వర రావు (83) అని పలువురు పోస్టల్ విశ్రాంత ఉద్యోగులు పేర్కొన్నారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడు తున్న పోలేశ్వర రావు ఆదివారం ఉదయం మృతి చెందారు. ఆయన పోస్టల్ శాఖలో క్లర్క్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. పోస్టల్ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శి హోదాలో పనిచేశారు. పలు ప్రజా సంఘాల లో కూడా ఆయన సభ్యులుగా కొనసాగారు. కొంతమంది మిత్రులతో ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి నెలవారి సమావేశాలు నిర్వహిస్తూ ఉండేవారు. తన తల్లిదండ్రుల పేరిట సేవా కార్యక్రమాలు నిర్వహించేవారు. పోలేశ్వర రావు మృతదేహానికి కాకతీయ కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ డిఎల్ కాంతారావు, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.సత్యనారాయణ, పి.పూర్ణచంద్రరావు, బాల సాహితీ వేత్త షేక్ అబ్దుల్ హకీం జానీ, పెన్షనర్స్ అసోసియేషన్ డివిజన్ కార్యదర్శి ఎల్ ప్రసాదరావు, విశ్రాంత పోస్టల్ సూపరింటెండెంట్ కె.కె.రావు, ఎం.తిరుమలరావు, యు.సత్యనారాయణ, కె.బెన్‌హర్ నివాళులర్పించారు.

వెంకటనారాయణకు పురస్కారం అందజేస్తున్న కవులు

వెంకటనారాయణకు గ్రంథాళ్వార్ సాహిత్య పురస్కారం

ప్రజాశక్తి - గుంటూరు

ఈశ్వర వరప్రసాద పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా రచయితల సంఘం సహకారంతో ప్రముఖ వచన కవిత్వ రచయిత గూండ్ల వెంకట నారాయణకు గ్రంథాళ్వార్ లంకా సూర్యనారాయణ సాహితీ పురస్కారం, రూ.10వేలు నగదు అందచేశారు. బ్రాడీపేటలోని కొరటాల మీటింగ్ హాల్లో నిర్వహించిన సభలో ప్రముఖ కవి, కళారత్న డాక్టర్ భూసురుపల్లి వెంకటేశ్వర్లు, ఈశ్వర వరప్రసాద పరిషత్ కోఆర్డినేటర్ మోదుగుల రవికృష్ణ మాట్లాడుతూ ఈశ్వర వరప్రసాద పరిషత్తు ద్వారా సాహిత్య, కళా రంగాలలో ప్రతిభావంతులను గుర్తించి గౌరవిస్తున్నట్లు తెలిపారు. పురస్కారం అందుకున్న గూండ్ల వెంకటనారాయణ మాట్లాడారు. సభకు గుంటూరు జిల్లా రచయితల సంఘం ఉపాధ్యక్షులు కేజే రమేష్ అధ్యక్షత వహించగా కార్యదర్శి ఎస్.ఎం.సుభాని, నానా, శ్రీవశిష్ట, కందిమళ్ల శివప్రసాద్, పలువురు రచయితలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు తెనాలి ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - తెనాలిరూరల్

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ క్రికెట్ పోటీలకు తెనాలి ఉపాధ్యాయులు క్రికెట్ జట్టు అర్హత సాధించింది. ఆదివారం గుంటూరులో జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలలో గుంటూరు ఈస్ట్ మండలం టీంతో తలపడిన తెనాలి జట్టు ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన గుంటూరు ఈస్ట్ టీం ఫీల్డింగ్ ఎంచుకుంది. 51 పరుగుల తేడాతో తెనాలి జట్టు విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు ఎంఈఓలు మేకల లక్ష్మీనారాయణ, జయంతి బాబు వెల్లడించారు. జిల్లా స్థాయిలో విజయం సాధించిన జట్లు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికచేస్తారని ఎంఈఓ-2 జయంతి బాబు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిన తెనాలి మండల జట్టును జిల్లా విద్యాశాఖ అధికారులు తెనాలి ఉపాధ్యాయులు అభినందించారు.

మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - గుంటూరు

ర్యాలీలో మాట్లాడుతున్న మస్తాన్‌రావు

స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో విశ్వమానవ సంక్షేమ సంఘం, గుంటూరు చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మత్తు పదార్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. విశ్వ మానవ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పి.మస్తాన్‌రావు మాట్లాడుతూ చిన్నప్పుడు గంజాయి వంటి ప్రమాదకరకమైన మత్తుపదార్థాలు స్కూల్స్, కాలేజీలకు కూడా వ్యాప్తి చెందాయన్నారు. మత్తుకు అలవాటు పడినవాళ్ళు ఆరోగ్యం చెడి పోయి, నీరశించిపోతారని, మానసికంగా కృంగిపోతారని చెప్పారు. ఎంవిఎస్ కోటేశ్వరావు మెమోరియల్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ ఎల్.ఎస్.భారవి, గుంటూరు చిల్డ్రన్స్ క్లబ్ నాయకులు షేక్ ఖాశిం షహీద్, జి.లూథర్ పాల్ ప్రసంగించారు. కార్యక్రమంలో సుందరయ్య నగర్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ మస్తాన్ వలి, ఆది నికల్సన్, ట్యూషన్ టీచర్ కె.సుజాత, ఎండి ముస్తాక్, తరుణ్, కె.ఆంజనేయులు ఎస్ఎఫ్ఐ నాయకులు బి.సూర్జిత్ ప్రజానాట్యమండలి కళాకారులు సిహెచ్. కెన్నర్ తదితరులు పాల్గొన్నారు.

మల్లిక స్పయిన్ సెంటర్‌కు మూడు జాతీయ అవార్డులు

ప్రజాశక్తి - గుంటూరు

అవార్డు అందుకుంటున్న నరేష్‌బాబు

గుంటూరులోని మల్లిక స్పయిన్ సెంటర్ చీఫ్ ఆఫ్ స్పయిన్ సర్వీసెస్ డాక్టర్ జె.నరేష్‌బాబు ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ 70వ వార్షిక సదస్సులో మూడు జాతీయ అవార్డులు అందుకున్నారు.వెన్ను నొప్పితో బాధపడే వారిలో ఎవరికి ఎండోస్కోపిక్ స్పయిన్ సర్జరీ సరైనది అన్న అంశంపై చేసిన వినూత్న పరిశోధనకుగాను డాక్టర్ నరేష్ బాబుకు హెచ్‌కేటీ రజా గోల్డ్ మెడల్ - రోజువారీ జీవనశైలీ కార్యకలాపాలు లంబార్ డిస్క్ ఆరోగ్యం, అరుగుదల, నడుము నొప్పిపై ఎలా ప్రభావం చూపుతాయో విశ్లేషించిన పరిశోధనకు డాక్టర్ నరేష్ బాబుకు ఎస్.పీ. మండల్ గోల్డ్ మెడల్ 2025 ప్రకటించగా, రాబోయే ఏడాది అహ్మదాబాద్‌లో జరిగే సదస్సులో ప్రదానం చేస్తారు. ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్‌లో అత్యున్నత గౌరవంగా భావించబడే గోల్డెన్ జూబిలీ ఒరేషన్ అవార్డు -2025కు డాక్టర్ నరేష్ బాబు సర్వైకల్ స్పాండిలైటిస్ తద్వారా వచ్చే నరములపై వత్తిడి గురించి జరిపిన పరిశోధనకు గెలుచునున్నారు. నరేష్‌బాబు పరిశోధనలు రోజువారీ వెన్ను సమస్యల మూలాలను గుర్తించి వాటిని సమర్థవంతంగా పరిష్కరించడానికి అవసరమైన సూచనలు ప్రతిపాదించడం క్రేంద్రీకరించడమేకాక, ఆధునిక ఇమేజింగ్ సాంకేతికతలు, రోగి ప్రయోజనాలపై స్పష్టమైన దఅష్టి కలిగి ఉన్నాయని పలువురు జాతీయ స్థాయి సీనియర్ ఆర్థోపెడిక్ నిపుణులు ప్రశంసించారు.

గెలుపును పంచడమే నిజమైన ఆట : డీసీపీ సరిత

ప్రజాశక్తి - గుంటూరు

మాట్లాడుతున్న డీసీపీ సరిత

క్రీడలంటే పతకాలు కాదని, గెలుపును పంచడమే ఆటకు నిజమైన నిర్వచనమని ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ డిసిపి సరిత అన్నారు. శనివారం స్థానిక వికాస్ నగర్‌లోని వికాస్ గ్రౌండ్లో జరుగుతున్న భాష్యం ఒలంపస్ వార్షిక స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డీసీపీ సరిత మాట్లాడుతూ క్రీడలు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, జీవితంలో ఎదురయ్యే ఎన్ని సవాళ్లనైనా ఎదుర్కొనే శక్తినిస్తా యన్నారు. మన అనే భావన క్రీడా స్ఫూర్తి ద్వారా పెంపొందించ బడుతుందన్నారు. ఇండియాకి వన్నెతెచ్చిన ఎంతోమంది క్రీడాకారులు మీకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈదిశగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న భాష్యం యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. తొలుత డీసీపీ సరిత భాష్యం స్పోర్ట్స్ మీట్ జెండాలను ఆవిష్కరించి క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. విద్యార్థులు నిర్వహించిన ఓపెన్ పరేడ్‌లో వారి నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం వివిధ రకాల క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు డీసీపీ సరిత చేతుల మీదుగా బహుమతు లను అందజేశారు. కార్యక్రమంలో జెడ్ఈఓలు శివ, స్వప్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆకె రవికృష్ణ

యువత నైతిక విలువలు కలిగి ఉండాలి : ఆకే రవికృష్ణ

ప్రజాశక్తి - గుంటూరు

ఆంధ్రప్రదేశ్ ఈగల్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆకే రవికృష్ణ మాట్లాడుతూ యువత క్రమశిక్షణ, నైతిక విలువలు, సమాజ సేవ పట్ల నిబద్ధత కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.రోటరీ అనేది కేవలం ఒక సంస్థ మాత్రమే కాకుండా, మానవాళి ఆరోగ్యం, భవిష్యత్తు కోసం నిరంతరం సేవలు అందిస్తున్న సంస్థ అని పేర్కొన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు ఆధ్వర్యంలో నిర్వహించిన 'రోటోఫెస్ట్-2025' కార్యక్రమంలో రవికృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'ఇకిగాయి' (జీవన లక్ష్యం) అనే భావన గురించి మాట్లాడుతూ పిల్లలలో దాగి ఉన్న ప్రతిభను తల్లిదండ్రులు గుర్తించాలని సూచించారు. చదువు మాత్రమే కాకుండా క్రీడలు, కళలు, సైన్స్, ఇంజినీరింగ్ వంటి రంగాల్లో పిల్లలకు ఆసక్తి ఏదో గుర్తించి ప్రోత్సహిస్తే వారు మంచి భవిష్యత్తును నిర్మించు కుంటారని తెలిపారు. 1972 టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా వస్తున్న ఫిర్యాదుల ఆధారంగా అనేక మంది విద్యార్థులను డీ-అడిక్షన్ సెంటర్లకు పంపించి పునరావాసం కల్పిస్తున్నామని వివరించారు. యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలవుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత ఆరోగ్య సమస్య మాత్రమే కాకుండా దేశ భద్రతకు కూడా ముప్పుగా మారుతోందని తెలిపారు. పాకిస్తాన్, గోల్డెన్ ట్రయాంగిల్ దేశాల నుంచి మత్తు పదార్థాలు భారత్‌లోకి చొరబడుతున్నాయని చెప్పారు. కావున యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మామిడి సుబ్బారావు, నంబూరు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

26న లక్ష్మణ చక్రవర్తికి స్మారక పురస్కారం

ప్రజాశక్తి - గుంటూరు

తమ తండ్రి కీర్తిశేషులు సిహెచ్ లక్ష్మీనారాయణ స్మారక పురస్కారం ఈఏడాది తెలంగాణ విశ్వవిద్యాలయం ఆచార్యులు ప్రముఖ రచయిత, విమర్శకులు డాక్టర్ సిహెచ్ లక్ష్మణ చక్రవర్తికి అందచేస్తున్నట్లు ప్రముఖ రచయిత్రి, సాహితీ విమర్శకులు ప్రొఫెసర్ సిహెచ్. సుశీలమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26న సాయంత్రం 4 గంటలకు స్థానిక బృందావన్ గార్డెన్స్, శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం అన్నమయ్య కళావేదికపై పురస్కారం అందజేస్తామన్నారు. గతంలో డాక్టర్ కడియాల రామ్మోహన్ రాయ్, ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ కెపి అశోక్‌కుమార్, డాక్టర్ పాపినేని శివశంకర్, కెఎస్ చలంలకు పురస్కారాలు అందజేశామని ఈ ఏడాది డాక్టర్ సిహెచ్ లక్ష్మణ చక్రవర్తికి ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మద్రాస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆచార్య విస్తాలి శంకరరావు, ఏపీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ ద్వారకా తిరుమలరావు పాల్గొంటారని తెలిపారు.

మాట్లాడుతున్న దండా లక్ష్మీనారాయణ

బధిరుల సంఘం నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు జిల్లా బదిరుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఆదివారం పాతగుంటూరు సిఐటియు కార్యాలయంలో నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్నికల అధికారిగా ఎ. వెంకటరెడ్డి, రిటర్నింగ్ అధికారి జి.రాజేంద్ర పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించారు. కె.గోపీనాథ్ అధ్యక్షులుగా, ఎం.విశ్వేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా, జె.నవీన్‌కుమార్ ఉపాధ్యక్షులుగా, బి.విజయ సంయుక్త కార్యదర్శిగా, ఎస్. సుబ్బలక్ష్మి కోశాధికారిగా, వి.సీమారాణి మహిళా కార్యదర్శిగా, కె.ప్రత్యూష, సయ్యద్ షరీఫ్, జి. సాయిచంద్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను సత్కరించారు.

త్రోబాల్ పోటీల్లో గుంటూరు తూర్పు టీచర్లు గెలుపు

ప్రజాశక్తి - గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా ఉపాధ్యాయుల కోసం చేపట్టిన త్రోబాల్ పోటీలలో గుంటూరు తూర్పు మండలానికి చెందిన ఉపాధ్యాయులు జిల్లాస్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా డిసిఇబి సెక్రటరీ ఏ.తిరుమలేష్, మండల విద్యాశాఖ అధికారి జ్యోతి కిరణ్ సదరు ఉపాధ్యాయినులను అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలలోనూ రాణించి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. గెలిచిన ఉపాధ్యాయులకు కప్పును అందించి అభినందించారు. కార్యక్రమంలో కోచ్ శాంతి తదితర సీనియర్ పీడీలు పాల్గొన్నారు..

శ్వాసకోశ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ కాశీరాం

ప్రజాశక్తి - గుంటూరు

మాట్లాడుతున్న డాక్టర్ కాశీరాం

ఆధునిక జీవన విధానంలో ఊపిరితిత్తుల ఆరోగ్య పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ పి.కాశీరాం అన్నారు. అవగాహన సంస్థ ఆధ్వర్యంలో అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఆరోగ్య సభలో ప్రముఖ చెస్ట్ ఫిజీషియన్ డాక్టర్ పి.కాశీరాం పాల్గని మాట్లాడుతూ శరీరంలోని అన్ని అవయవాలకు ఆక్సిజన్ అందించే ఊపిరి తిత్తులకు సమస్య ఏర్పడితే శరీరంలోని మిగిలిన అవయవాలకు ఆక్సిజన్ సరిపడా అందక ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ఇటీవల వాహనాల విపరీత వినియోగం వల్ల, చెట్లను తొలగించడం వల్ల, ఇతర అనేక కారణాల వల్ల కూడా వాతావరణ కాలుష్యం పెరిగి, ఊపిరితిత్తుల సమస్యలు ఎక్కువ అవుతున్నాయన్నారు. కావున కాలుష్య నివారణలో ప్రజలందరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. సాధారణంగా పెద్దవారిలో కాలానుగుణంగా వచ్చే వివిధ రకాల ఊపిరితిత్తుల సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు 50 సంవత్సరాల పైబడిన ప్రతిఒక్కరూ 'నీమోపోకల్' వ్యాక్సిన్‌ను జీవితంలో ఒక్కసారి అయినా వేయించుకుంటే మంచిదన్నారు. 'ఫ్లూ' వ్యాక్సిన్‌ను వేయించుకుంటే మంచిదన్నారు. ఇటీవల ఊపిరితిత్తులకు 'స్క్రబ్టిపస్' అనే వైరస్ సంక్రమించి, ప్రాణాయాపానికి దారి తీస్తుందని, కావున మూడ్రోజులకు మించి జ్వరం, దగ్గు, జలుబు లాంటి లక్షణాలు కనబడితే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలన్నారు. సాధారణంగా రైతులకు, రైతు కూలీలకు పొలాల్లో క్రిమిసంహారక మందులు పిచికారి చేసే సమయంలో రసాయనాలు పీల్చడం వల్ల, పెయింట్ పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు వివిధ రసాయన పదార్థాలు పీల్చడం వల్ల శ్వాసకోశ సంబంధిత సమస్యలు తలెత్తుతున్నాయని, అటువంటి వారు క్రమం తప్పకుండా డాక్టర్ చెకప్ చేయించుకుంటూ జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కాశీరాంను అవగాహన సభ్యులు ఘనంగా సత్కరించారు. ఆరోగ్య సభకు టీ.వీ.సాయిరాం కోఆర్డినేటర్‌గా వ్యవహరించగా, విశ్రాంత ఎంపీడీవో డి.వెంగళరావు, జెవివి నాయకులు సి.హెచ్.చలమారెడ్డి, ఆదిత్య హాస్పిటల్ పిఆర్వోలు షేక్ కరీముల్లా, నూరుల్ అహ్మద్ పాల్గన్నారు.